11ఎకరాలను కాపాడిన హైడ్రా

-రూ. 1650 కోట్ల విలువైన భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్

హైదరాబాద్, మార్చి 17,ప్రభాతవార్త:

నగరంలో వేర్వేరు ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రజా వసరాలకు ఉద్దేశించిన 11 ఎకరాల భూమిని హైడ్రా కాపాడింది. మార్కెట్లో వీటి విలువ రూ. 1650 కోట్లు ఉంటుందని అంచనా. ఇందులో 2 ఎకరాలు పార్కు కోసం కేటాయించినది కాగా..5 ఎకరాలు స్మశాన వాటికతో పాటు 4 ఎకరాల డంప్ యార్డుకు చెందినది ఉంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ విల జ్లోని సెంట్రల్ పార్కు కాలనీలో పార్కు కోసం 2 ఎకరాలు కేటాయించారు. సర్వే నంబరు 110/1 లో 148 ప్లాట్లతో 16 ఎకరాల మేర సెంట్రల్ పార్కు కాలనీ ఫేజ్1 పేరుతో 1998లో లే ఔట్ వేశారు. ఇందులో 2 ఎకరాలను పార్కు కోసం కేటాయించగా.. మున్సిపల్ అధికారులు పార్కు స్థలంగా హద్దులు నిర్ధారించి ప్రహరీ కూడా నిర్మించారు. ఇలా పార్కు కోసం కేటాయించిన భూమి తమదంటూ కొంతమంది ఆక్రమణలకు పాల్పడడం.. కాలనీవాళ్లు అడ్డుకుంటే వారిని బెదిరించడం వంటి ఘటనలు పలుమార్లు జరిగాయి. హైడ్రా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ, జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించింది. 2 ఎకరాల పార్కు స్థలంగా నిర్ధారించింది. హైడ్రా

కబ్జాలను తొలగిస్తున్న దృశ్యం

కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు మంగళవా రం ఉదయం పార్కులో తాత్కలికంగా వేసిన షెడ్డులను తొలగించింది. 2 ఎకరాల పార్కు స్థలం చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. పార్కు స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ప్రగతినగర్లో 9 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా రక్ష. ప్రగతినగర్లోని అంబీర్ చెరువుకు ఆనుకుని ఉన్న5 ఎకరాల స్మశానవాటి కతో పాటు ఆపక్కనే ఉన్న 4ఎకరాల డంపింగ్ యార్డు ఆక్రమణలకు గురౌతున్నాయనే ఫిర్యాదు ల నేపథ్యంలో హైడ్రా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో విచారించింది. కూకట్పల్లి మండలంలోని బాగామేరి విలేజ్ సర్వే నంబరు 103లో ఉన్న ఈ భూమిని స్మశానవాటికకు, చెత్త డంపింగ్ యార్డుకు కేటాయించిందిగా నిర్ధా రించుకున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆ దేశాల మేరకు 9 ఎకరాల భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. 5 ఎకరాలలో స్మశాన వాటిక స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ఆ పక్కనే ఉన్న 4 ఎకరాల్లో ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేశారు.

ప్రజా ఆరోగ్యానికి ఆహార భద్రత అత్యంత కీలకం

-వ్యాపారులు కల్తీ చేయకుండా నాణ్యమైన పదార్థాలు అందించాలి
-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

హైదరాబాద్, మార్చి 17,ప్రభాతవార్త:

ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆహార భద్రత అత్యం త కీలకమని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.హైదరాబాద్రెడ్ హిల్స్లోని కేఎల్ఎన్ ప్రసాద్ ఆడిటోరియంలో ఫెడరేషన్ ఆఫ్ తెలంగా ణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సహకారంతో వీధి ఆహార వ్యాపారుల కోసం ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ కార్యక్రమం నిర్వ హించారు. ఈకార్యక్రమంలో వీధి వ్యాపారస్తులు మహిళలు 500 మందికి పైగా పాల్గొన్నారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆహార భద్రత అత్యంత కీలకమని ప్రతి సంస్కృతిలో ఆహారానికి ఉన్న ప్రాధాన్య తను ప్రస్తావిస్తూ, ఆహారం పవిత్రమైనదని పేర్కొన్నారు. ఆహారం తయారు చేసి అందించే వ్యాపారస్తులు నైతిక, సామాజిక బాధ్యతతో పని చేయాలని సూచించారు. అలాగే శుభ్రత, నాణ్యత

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన దాసరి, ఫుడ్సేఫ్టీ మాజీ డిప్యూటీ డైరెక్టర్ విజయ్కుమార్ తదితరులు

ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని గ్లోవ్స్, క్యాప్స్, ఏప్రన్స్ వినియోగం, పరిశుభ్ర మైన నీరు అందించాలని అలాగే మిగిలిన పదార్థా లు, వంట నూనెను మళ్లీ వినియోగించకూడద న్నారు. వినియోగదారులను కుటుంబ సభ్యులు గా భావించి, అదే స్థాయి నాణ్యతతో ఆహారం త యారు చేయాలని సూచించారు. కల్తీ వస్తువులు, కల్తీ ఆహారం ద్వారా అనేక వ్యాధులు వ్యాప్తి చెం దుతున్నాయని కృత్రిమ రంగులు, హానికర పదా ర్థాల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదకరమని తెలిపారు. నాణ్యమైన ఆహార పదార్థాలు, వస్తువులను నమ్మకమైన వనరుల నుంచే కొను గోలు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గారిమెల్ల, ఎఫ్ ఎస్ఎస్ఏఐ రీజియన్ డైరెక్టర్ బాలూ నాయక్, అమన్ గుప్తా, తెలంగాణ ఫుడ్ సేఫ్టీ శాఖ మాజీ డిప్యూటీ డైరెక్టర్ విజయకుమార్, ఫోస్టాక్ సీనియర్ డైరెక్టర్ సుజాత, ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ డాక్ట ర్ అంజనేయులు, వీధి వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు

ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీలో 90 శాతం రాయితీ

-ఓటీఎస్ను సద్వినియోగం చేసుకోండి
-ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

హైదరాబాద్, మార్చి 18 ప్రభాతవార్త

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) ప్రాంత ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఒక మంచి ఊరటనిచ్చింది. పెండింగ్లో ఉన్న బకాయిల వల్ల పెరుగుతున్న వడ్డీ భారాన్ని తగ్గించేలా కీలక నిర్ణ యం తీసుకుంది. ఎవరైతే తమ ఆస్తి పన్ను బకా యిలకు ఈనెల 31వ తేదీ లోపు ఒకేసారి చెల్లిస్తా రో, వారికి వడ్డీ మొత్తంలో రాయితీని ప్రకటించిం ది. ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీలో 90 శాతం రాయితీని ప్రకటిస్తున్నట్లు ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మార్చి 31 వరకు అవకాశం కల్పించిన వన్ టైమ్ స్కీమ్ (ఓటీఎస్) పథకం ద్వారా పన్ను చెల్లించి పెనాల్టీ నుంచి ఉపశమనం పొందవచ్చని పేర్కొన్నారు.

క్షేత్రస్థాయిలో తనిఖీలు...

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల కార్యాచరణలో మం గళవారం 12వ రోజు ఎంఎంసి కమిషనర్ టి.విన య్ కృష్ణారెడ్డి..మిర్జల్గూడ ప్రాంతంలోని పీ వీఎన్కాలనీ, రాజా శ్రీనివాసనగర్,యాదవనగర్



పీవీఎన్కాలనీ, రాజా శ్రీనివాసనగర్లో పర్యటిస్తున్న ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పీవీ ఎన్ కాలనీలో ఒక నివాస భవనానికి నిర్మించిన ర్యాంప్ రహదారి పరిమితిని దాటి నిర్మించబడిం దని, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు తక్షణ మే చర్యలు తీసుకొని తొలగించాలని ఆదేశించా రు. అలాగే ఇందిరమ్మ క్యాంటీన్ పరిసరాలను పరిశీలించి, అక్కడ ఏర్పాటు చేసిన నీటి సింక్ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలని, ప్రజలు ప్రశాంతంగా కూర్చొని అల్పాహారం,భోజనం చేసు కునే విధంగా తగిన స్థలం కల్పించాలని అధికారు లకు సూచించారు. ఇక అపార్ట్మెంట్ల నుండి బయటకు వేయబడుతున్న నిర్మాణ వ్యర్థాలను వెంటనే తొలగించాలని,లేనిపక్షంలో జరిమానాలు విధించాలన్నారు. అలాగే కిరాణా,వాణిజ్య దుకా ణాలను పరిశీలించి,డస్ట్బిన్లను ఏర్పాటు చేయా లని వ్యాపారులకు సూచించారు. నగరంలో పరి శుభ్రత, ట్రాఫిక్కు ఆటంకం లేకుండా రహదారుల వినియోగం ప్రజలకు సౌకర్యవంతమైన వాతా వరణం కల్పించడం లక్ష్యంగా అధికారులు సమన్వయం తో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు.

తక్కువ ధరకే స్మార్ట్ఫోన్లు అంటూ బురిడీ!

-నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

అత్తాపూర్ మార్చి 17, ప్రభాతవార్త :

తక్కువ ధరకే స్మార్ట్ఫోన్లు అం టూ అమాయకులను టార్గెట్గా చేసుకుని బురిడీ కొట్టిస్తున్నా కేటుగాళ్లను కమిషనర్స్ టాస్క్ ఫోర్స్,శంషాబాద్ జోన్ బృం దం,రాజేంద్రనగర్ పోలీసులు దాడులు చేసి అరెస్టు చేశారు. పోలీసులు వివరాల ప్రకారం. కర్ణాటక రాష్ట్రానికి చెందిన విజ య్ కుమార్(33)లాక్డౌన్ సమయంలో అతను ఆర్థిక సంక్షోభంతో కుటుంబాన్ని పోసించ లేకపోయాడు.ఈ క్రమంలో ఆర్థిక కష్టాలను అధిగమించడానికి 2021సంవత్సరంలో అప్నా జాబ్ యాప్ ద్వారా టెలి కాలర్లను నియమించి వారికి ఆయుర్వేద మందులు మొ దలైనవి అమ్ముతామని చెప్పి,టెలిఫోన్ ద్వారా ప్రజల నుండి ఆర్డర్లు బుక్ చేస్తూ బెంగళూరులో కార్యాలయాన్ని ప్రారంభించాడు.తర్వాత అతను మరో ముగ్గురు శివ కుమార్ (31) మొద్దీన్ (32) శశికాంత్ (22)లతో కలిసి గుడిమల్కాపూర్ ,హైదర్గూడల కు తన కార్యాలయాలను విస్తరించాడు.ప్రధాన నిందితుడు విజయ్ మరో నిందితురాలు మంజులతో సెల్ ఫోన్ డేటాను తీసుకొని ఈమెకు లక్ష సెల్ఫోన్ నంబర్లకు 10వేల చొప్పున ఇస్తున్నాడు. వినియోగదారుల సెల్ ఫోన్ డేటాను టెలికాలర్లకు అందించి మీకు తక్కువ ధరకే శాంసంగ్ స్మార్ట్ ఫోన్ రూ.3500లకే వస్తుందని ఫోన్లు చేయించేవారు. అమాయకులను నమ్మించి ఫోన్ బుక్ చేసుకునేలా చేసి తర్వాత వారికి పోస్టల్ సర్వీస్ ద్వారా సెల్ఫోన్లకు బదులు బ్లూటూత్ స్పీకర్లు,హెర్బల్ ఉత్పత్తులు మొదలైనవి పం పండం ప్రారంభించారు.2021 నుండి ఇప్పటి వరకు వారు 3880మంది అమాయక ప్రజలను మోసం చేసినట్లు గురించిన పోలీసులు మంగళవారం పక్కా సమాచారంతో కమిషనర్ టాస్క్ ఫోర్స్,శంషాబాద్ జోన్ బృందం,రాజేంద్రనగర్ పోలీసులతో కలిసి నిం దితులను అరెస్టు చేసి వారి నుండి మానిటర్లు 2,ల్యాప్టాప్ 1,సిపియూలు2,ప్రింటర్ 1,హార్డ్డిస్క్1,మొబైల్ ఫోన్లు 4,ల్యాండ్లైన్ ఫోన్లు 27,బ్లు టూత్ స్పీకర్లు 30 ,టమ్లర్లు 133,హెర్బల్ ఉత్పత్తులు 150 పెట్టలను స్వాధీనం చేసుకొని రిమాండ్కు తరలించారు. మరో నిందితురాలు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు.

600 కేజీల కుళ్లిన చికెన్ స్వాధీనం

-పోలీసుల అదుపులో నిందితుడు

సికింద్రాబాద్, మార్చి 17 ప్రభాతవార్త:

వారాసిగూడ పోలీ సుస్టేషన్ పరిధిలోని బా పూజినగర్ ఫ్రెష్ చికెన్ మార్ట్పై అధికారులు దాడు లు జరిపి కుళిపోయిన 610 కేజీల చికెన్ను స్వా ధీనం చేసుకున్నారు. నిం దితుడిని అదుపులోకి తీసు కున్నారు. పోలీసుల వివ రాల ప్రకారం.. బాపూజీ నగర్లోని ఫ్రెష్ చికెన్ మార్ట్ యజమాని షేక్ షకీ ల్, అపరిశుభ్రమైన వాతా

పోలీసులు స్వాధీనం చేసుకున్న కుళ్లిపోయిన చికెన్

వరణంలో నిల్వ ఉంచిన ఫ్రోజన్ చికెన్ను స్థానిక, చిన్న వ్యాపా రులకు విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. మంగళవారం మధ్యాహ్నం వారాసిగూడ సబ్ ఇన్స్పెక్టర్ కె. రామచంద్ర రెడ్డి తన సిబ్బందితో దాడులు జరిపారు. నిల్వ ఉంచిన మాంసం పూర్తిగా కుళ్లిపోయి, దుర్వాసన వెదజల్లుతోం దని, ఎలుకలు, పిల్లుల సంచారం ఉండటంతో మాంసం పూర్తిగా కలుషితమైందిగా గుర్తించారు. చికెన్ షాపు ట్రేడింగ్ లైసెన్స్ ఏడాది క్రితమే ముగిసినప్పటికీ, నిందితుడు నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు తేలింది. సికింద్రాబాద్ జోన్ డిసిపి కె. రక్షిత కృష్ణమూర్తి ఆదేశాల మేరకు, చిలకలగూడ ఏసిపి కె. శ్రీశాంక్ రెడ్డి పర్యవేక్షణలో దాడులు నిర్వహించారు.

హైదరాబాద్ వార్త

హైదరాబాద్ను క్లీన్ సిటీగా తీర్చిదిద్దాలి

-దోమల నిర్మూలన కార్యక్రమం వేగవంతం చేయాలి : జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్

హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:

దోమల నిర్మూలన కార్యక్రమాలు మరింత వేగవంతం చేయాలని జిహెచ్ఎం సి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రభావంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. హైదరాబాద్ను క్లీన్ సిటీగా తీర్చిదిద్దడం లక్ష్యంగా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" లో భాగంగా జూబ్లీ హిల్స్ సర్కిల్లో ఆయన అదనపు కమిషనర్ రవి కిరణ్, జోనల్ కమిషనర్ ప్రియాంక అలతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా ఫిల్మ్ నగర్ వద్ద సానిటేషన్ బృందాలతో కలిసి డోర్ టు డోర్ చెత్త సేకరణను పరిశీలించారు. లోటస్ పాండ్ వద్ద వెక్టర్ కంట్రోల్ చర్యలను సమీక్షించారు. రోడ్నెం 25లో కొనసాగుతున్న ఇంజినీరింగ్ పనులను తనిఖీ చేశారు. జేవీఆర్ పార్క్లో వెక్టర్ కంట్రోల్ కార్యక్రమాలను పరిశీలించగా, దేవరకొండ బస్తీలో జివిపి పాయింట్ నిర్మూలన పనులను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎటువంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా చేపట్టాలని

జూబ్లీహిల్స్ సర్కిల్లో పర్యటిస్తున్న కమిషనర్ ఆర్వి.కర్ణన్, అదనపు కమిషనర్ రవికిరణ్, జోనల్ కమిషనర్ ప్రియాంక అల తదితరులు

అధికారులను ఆదేశించారు. చెత్త సేకరణను క్రమబద్ధంగా నిర్వహించడం, వెక్టర్ కంట్రోల్ చర్యలను మరింత బలోపేతం చేయడం, ఇంజినీరింగ్ పనుల ను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.నగరంలో పరిశుభ్రతను కాపాడ టంతో పాటు ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

ఈ అమ్మాయిలను చూసి మోసపోకండి!

- యాడ్స్ వెనుక తీయటి మాటలు కాదు.. నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు
-ఈ అమ్మాయిలు నిజం కాదు.. వారి ట్రాప్లో పడకండి: సిపి సజ్జనార్

హైదరాబాద్, మార్చి 17 ప్రభాతవార్త

"మీరు ఒంటరిగా ఉంటున్నారా, ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకుని మాట్లాడుకోండి" అంటూ అ మ్మాయిలు చెబుతున్నట్లుగా ఉన్న వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీ స్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరించారు. యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు హానీట్రాప్ చేస్తున్నారని, ఏఐ జనరేటెడ్ వీడియోల ద్వారా ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నా రని సూచించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేది కగా యువతకు సూచన చేశారు.

"ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం, ఈ యాప్ ఇన్స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మా యిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు" అంటూ సో షల్ మీడియాలో ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్న ఈ యాడ్స్ వెనుక ఉన్నది తీయటి మాటలు

కాదని, నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని పేర్కొన్నారు. ఈ వీడియోల్లో ఆకర్షణీయం గా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదని, అవ న్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలు అని తెలిపారు.మాయమాటలకు బుట్టలోపడి వారు సూచించిన యాప్లను ఇన్స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చుకున్నట్లేనని హెచ్చరించారు. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్లోడ్ చేసుకోగానే, మీ ఫోన్లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీ నంలోకి వెళ్లిపోతాయని అన్నారు. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడదామని వీడియో కాల్ చేస్తే అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారని, ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్ లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్మె యిలింగ్కు దిగుతారని హెచ్చరించారు.

పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయమని సజ్జనార్ పేర్కొన్నారు. యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ తదితర సా మాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రక టనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్య లు తీసుకుంటామని తెలిపారు. ఆన్లైన్లో ఎవ రూ మీకు ఊరికే స్నేహితులు కాబోరని, ఆ ఆకర్ష ణ వెనుక మీ డబ్బు, పరువు లాగేసే భారీ కుట్ర దాగి ఉందని గ్రహించాలని అన్నారు.

క్షణికావేశంలో గుర్తుతెలియని ఫేక్ డేటింగ్, వీడి యో కాలింగ్ యాప్స్ ఇన్స్టాల్ చేసుకుని జీవితా లను నాశనం చేసుకోవద్దని సూచించారు. రాత్రి వేళల్లోనే ఈ యాడ్స్ దర్శనమిస్తున్నాయని... జాగ్రత్తగా ఉండండని యువతకు సూచన చేశా రు. ఒకవేళ ఇప్పటికే ఎవరైనా ఇలాంటి సైబర్ వలలో చిక్కుకుంటే, పరువుపోతుందేమో అని భయపడవద్దని, వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబ ర్కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

గ్యాస్ అక్రమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

జిల్లా ఛీప్ రేషనింగ్ అధికారి రాజిరెడ్డి

హైదరాబాద్,మార్చి 17,ప్రభాతవార్త:

గ్యాస్లను స్వాధీనం చేసుకున్న సివిల్సప్లై సిబ్బంది

గ్యాస్ అక్రమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని జిల్లా రేషనింగ్ అధికారి రాజిరెడ్డి అన్నారు. మం గళవారం జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్, ఫీల్డ్ సిబ్బందితో కలిసి హైద్రాబాద్ శ్రీనగర్ కాలనీ లోని సందీప్ని హెచ్పిసి ఎల్ గ్యాస్ ఏజెన్సీని తని ఖీ చేసి, ప్రస్తుత ఎల్పిజి సరఫరా పరిస్థితిని పరిశీలించారు. తనిఖీ సమయంలో స్టాక్ రిజిస్టర్లు పరిశీలించడం జరిగిందని తెలిపారు. అలాగే వినియోగదారులతో మాట్లాడి సరఫరా స్థితిగతులు ఇబ్బందులను తెలుసుకున్నారు. అదేవిధంగా ఎటు వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడవద్దని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్కు హెచ్చరిం చారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 643 గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఫీల్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉగాది సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

టీటీడీ దేవాలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చక అధికారులు

ముషీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:

ఉగాది పండుగ సందర్భంగా హిమాయత్నగర్లోని టీటీడీ దేవ స్థానంలో కోయిల్ ఆళ్వార్ తిరు మంజనం ఘనంగా నిర్వహించా రు. మంగళవారం ఉదయం స్వా మివారిని వస్త్రంతో కప్పి ఆలయ శుద్ధి నిర్వహించారు. ఉగాది, ఆణి వార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి వంటి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం రోజు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించటం ఆనవాయితీగా వ స్తోందని అర్చక అధికారులు తెలి పారు. గర్భాలయం, ఉపాలయా లు, పూజా సామగ్రిని పసుపు, కుంకుమ, కర్పూరం, చందనం వంటి సుగంధ ద్రవ్యాల మిశ్రమంతో శుభ్రం చేసి, అనంతరం స్వామివారి మూల విరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి, ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యనరకమాలు అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో స్థానిక సలహాదారుల కమిటీ సభ్యులు శంకర్, ప్రత్యేక అధికారి రమే ష్బాబు, ఇతర అర్చక అధికారులు పాల్గొన్నారు.

ఉస్మానియా ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

గోషామహల్,మార్చి 17 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న కమిషన్ ఛైర్మన్ బక్కివెంకటయ్య

భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ కల్పించి న హక్కులను ఎవరైనా భంగం కల్పించి పని చేస్తు న్న ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ను కించపరినట్లు వారికి, రావాల్సిన వాటాలో అన్యాయం చేస్తే ఎట్టి పరిస్థితిలోనూ ఉపక్షించేది లేదని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య తెలి పారు. మంగళవారం ఆయన కమీషన్సభ్యులతో కలిసి ఉస్మానియా ఆసుపత్రి సందర్శించారు.అనంతరం ఆసుపత్రిలోని సెమినార్హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో సమీక్ష నిర్వహించారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్రాకేష్సహాయ్,ఆర్ఎంఒ డాక్టర్ జయ కృష్ణ,ఎడి.సుగుణ వివిధ విభాగాల వైద్యులు,సిబ్బందితో చర్చించారు. ఆసుపత్రిలో విధులను నిర్వహిస్తున్న వైద్యులు వివిధ విభాగాలు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు అందులో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల శాతం ఎంత అని ఆరా తీశారు.వారికిరావాల్సిన ప్రమోషన్ రోస్టర్ పద్ధతి తదితర అంశాల్లో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు.ఆసుపత్రి వైద్యులు బరిగెల రమేష్,రామ్సింగ్లు చేసినపలు సూచనలకు కమీషన్ ఛైర్మన్ అంగీకరించి తదుపరి సమావేశం నిర్వహించి తగు నిర్ణయంతీసుకుందామని తెలిపారు.ఈ కార్యక్రమం లో కమీషన్ సభ్యులు కుప్రం నీలాదేవి,రాంబాబునాయక్,కొలకటి లక్ష్మినారాయణ,జిల్లా శంకర్,రేణికుంట ప్రవీణ్ పాల్గొన్నారు.

గాజులరామారం సర్కిల్లో కమిషనర్ సృజన పర్యటన

జీడిమెట్ల, మార్చి 17, ప్రభాతవార్త :

గాజులరామారం సర్కిల్ పరిధిలో సైబరాబాద్ ము న్సిపల్ కార్పొరేషన్ కమి షనర్ డా. జి. శ్రీజన మంగళవారం పర్యటించా రు. ఈ సందర్భంగా సి.ఎం.సి, లాల్బాబ్గూడ మెయిన్ రోడ్ వద్ద జరుగుతున్న నిర్మాణ స్థలాన్ని ఆమె పరిశీలించారు. ఆ స్థలం ఎఫ్టి ఎల్, బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందా అనే అంశంపై కమిషనర్ స్వయంగా తనిఖీ నిర్వహించారు. దీనిపై స్పష్టత కోసం నీటిపారు దల, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ శాఖలకు బంధం చెరువు వద్ద ఎఫ్టి ఎల్ సరిహద్దులను గుర్తించాలని, సంబంధిత స్థలం ఎఫ్టిఎల్ లేదా బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందా అన్న విషయాన్ని నిర్ధారించాలని ఆదేశించారు. తదుపరి చర్యలకు ముందు అన్ని పత్రాలను సమగ్రం గా పరిశీలించాలని కూడా సూచించారు. తదనంతరం కమిషనర్ బంధం చెరువు ప్రాంతాన్ని సందర్శించి, చెత్త సేకరణ కేంద్రాల వద్ద శుభ్రతను మెరుగుపరచడానికి గ్రీన్ మ్యాట్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్, సీసీపీ వెంకన్న, అడిషనల్ సీసీపీ శైలజ, ఏసిపి సుమిత్ర, డై ఈఈ నిఖిల్ రెడ్డి, డై ఈఈ అనురాగ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పండుగలు ప్రజల్లో సామరస్యాన్ని పెంపొందిస్తాయి

ఇఫ్తార్ విందులో పాల్గొన్న సెట్విన్ మాజీ డైరెక్టర్ ఎస్.ధనరాజ్

అఫ్జల్‌గంజ్, మార్చి 17(ప్రభాతవార్త): పండుగలు ప్రజల్లో మత సామరస్యాన్ని పెంపొందిస్తాయని సెట్విన్ మాజీ డైరెక్టర్,సీనియర్ ఖైరతాబాద్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎస్. ధనరాజ్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని భాగ్యనగర్ గూడ్స్ ట్రాన్స్‌ఫోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులురిజ్వాన్ హుస్సేనీ ఆధ్వర్యంలో ఉస్మాన్‌గంజ్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయనపాల్గొన్ని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.అనంతరం ముస్లీం సోదరులకు పండు తినిపించిఇ ఉపవాసదీక్షలను విరమింపచేశారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో రంజాన్ తోఫాలు అందజేత

రంజాన్ తోఫాలను అందిస్తున్న దేశం శ్రీనివాస్‌గౌడ్.

జూబ్లీహిల్స్, మార్చి 17, ప్రభాతవార్తః రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫాలను ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశాల మేరకు బంజారాహిల్స్‌లోని ఇందిరానగర్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత దేశం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. దాదాపు వంద మంది ముస్లింలకు తోఫాలను అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ..రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం ముస్లింలకు ఈతోఫాలను అందిస్తుందన్నారు.ప్రతి ఒక్క ముస్లిం ఇంట ఆనందం ఉండాలనే ఆలోచనతో ఇస్తున్నామన్నారు.కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌కు రూ.18 కోట్ల ప్రత్యేక నిధులు : భానుక నర్మద

విలేకరులతో మాట్లాడుతున్న బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద

కంటోన్మెంట్, మార్చి 17 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు త్వరలోనే కేంద్రం నుంచి రూ.18 కోట్ల ప్రత్యేక నిధులు విడుదల కానున్నాయిని బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద తెలిపారు. సోమవారం బోర్డు కార్యాలయంలో విలేకరులతో వివరాలను వెల్లడిచారు. కంటోన్మెంట్‌లో వివిధ అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాల్సిందిగా తాము ఎంపీ ఈటెల రాజేందర్‌కు ప్రత్యేకంగా కోరామన్నారు. సంబంధిత లేఖను ఎంపీ ఈటెల రాజేందర్, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు అందజేశారని చెప్పారు. ఈ క్రమంలో రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి కంటోన్మెంట్ బోర్డుకు ప్రత్యుత్తరం అందిందని తెలిపారు. తాము ప్రతిపాదించిన పనులకు సంబంధించి అంచనాల కోసం ఆదేశాలు జారీ చేశారని అన్నారు. త్వరలోనే కంటోన్మెంట్‌కు ఆ నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనికి తోడు ఇటీవలే రూ.14.5 కోట్ల గ్రాంట్ అందిందని, మరో రూ.9 కోట్ల సర్వీసు చార్జీలు కూడా బోర్డుకు అందనున్నాయిని చెప్పారు. టీపీటీ బకాయిల విడుదల కోసం తాము ఎంపీ ఈటెల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. గతంలో ఈ ప్రాంతం నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు. తమ పార్టీకి చెందిన ఎంపీ ఈటెల చొరవతో కంటోన్మెంట్‌లో గణనీయమైన అభివృద్ధి సాగుతోందన్నారు. కార్యక్రమంలో ధనుంజయ చారి, బీఎన్ శ్రీనివాస్, విజయానంద్, అరుణ్, రాకేశ్, రాజమల్లేశ్ ఇతర బీజేపీ నేతలు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలు త్వరలోనే పరిష్కారం : మాజీ కార్పొరేటర్

మేడిబావిలో సమస్యలు తెలుసుకుంటున్న మాజీ కార్పొరేటర్ సామలహేమ

సికింద్రాబాద్, మార్చి 17 ప్రభాతవార్త: మేడిబావి సీతారాంనగర్‌లో మాజీ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ పర్యటించారు. డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని స్థానికులు ఆమే దృష్టికి తీసుకురాగా ఈ ప్రాంతాన్ని సందర్శించారు ఇప్పటికే నూతన డ్రైనేజీ లైన్ పనులు జరుగుతున్నాయని, ఆ కారణంగా కొంత సమస్య ఉందని, పనులు పూర్తి కాగానే సమస్య పరిష్కారం అవుతుందని ఆమే తెలిపారు. ఈ విషయాన్ని జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ కుషాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



వినతిపత్రం అందిస్తున్న చింతల రామచంద్రారెడ్డి, భోజిరెడ్డి, మహిపాల్ రెడ్డి, ముద్దంగుల శ్రీనివాస్ తదితర నేతలు

జూబ్లీహిల్స్, మార్చి 17, ప్రభాతవార్తః ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై షేక్‌పేట తహసిల్దార్ కార్యాలయంలో ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. బీజేపీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఎమ్మార్వో కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో, ధరల పెరుగుదలపై నియంత్రణ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అభివృద్ధి పనులు ఆలస్యమవుతున్నాయని, సంక్షేమ పథకాల అమలులో లోపాలున్నాయని అన్నారు. ప్రజల సమస్యలను గాలికి వదవిలి ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు బద్దం మహిపాల్‌రెడ్డి, సారంగుల అమర్‌నాథ్, వెంకటస్వామి, శ్రవణ్‌యాదవ్, పల్లె వీణారెడ్డి, రాఘవరెడ్డి, చంద్రశేఖర్, ముద్దంగుల శ్రీనివాస్, వినయ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

శివపురి కాలనీ సమస్యలు వేగంగా పరిష్కరిస్తా : సీతారాం ధూళిపాళ

మణికొండ శివపురి కాలనీలో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకుల దృశ్యం

నార్సింగి, మార్చి 17 ప్రభాతవార్త : మణికొండ ప్రాంతంలో గత మూడు నెలలుగా బిఆర్ఎస్ నాయకులు చేపడుతున్న "మీ సమస్య-మా బాధ్యత" కార్యక్రమానికి ప్రజల వద్ద నుంచి అనూహ్యమైన స్పందన వస్తుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం మణికొండలోని శివపురి కాలనీలో బిఆర్ఎస్ నాయకుల బృందం పర్యటించి, ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించాలని, ఎలుకలు మట్టి తవ్వడం వలన నిత్యం దుర్వాసన వస్తుందని, మురుగు నీరు పొంగి పొర్లుతుందని స్థానికులు నాయకుల దృష్టికి తీసుకు వచ్చారు. శివపురి లేఔట్‌లో ఓపెన్ స్పేస్ ఉన్నా, దానిలో కమ్యూనిటీహాల్ నిర్మించడంలో అధికారులు తాత్సారం చేస్తున్నారని, వెంటనే స్థానిక ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీహాల్‌ను నిర్మించి ఇవ్వాలని కోరారు. రోడ్డు నెంబర్ -2 వద్ద ట్రాన్స్‌పార్మర్‌ను అప్‌గ్రేడ్ చేయాలని, గణేష్ మండపం వద్ద ఓవర్‌హెడ్ కేబుల్‌ను ఏర్పాటు చేయాలని స్థానికులు వివరించారు. వదర నీటిని సులువుగా దిగువకు మోసుకెళ్లే బూల్కాపూర్ నాలా చెత్తతో నిండిపోయిందని, ఆర్టీఏ కార్యాలయం వలన తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, రోడ్డు దాటేందుకు మహిళలు, పిల్లలు నరకయాతన పడుతున్నారని శివపురి వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లారా చూసి సంబంధిత శాఖల అధికారుల దృష్టికి ఆ సమస్యలను తీసుకెళ్లి, వేగంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కారణంగానే మీ సమస్య-మా బాధ్యతకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. శివపురి కాలనీ సమస్యలన్నింటిని త్వరలోనే పరిష్కరింపచేసేందుకు బిఆర్ఎస్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుంభగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావ్, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, జైరామ్, భానుచందర్, సుమనళిని, రాజేంద్రప్రసాద్, బొడ్డు శ్రీధర్, తిరుపతి, మంజు,దేవిప్రియ పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్ బిల్లును వెనక్కి తీసుకోవాలి

సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ట్రాన్స్‌జెండర్ పీపుల్స్ అసోసియేషన్ ప్రతినిధులు

చిక్కడపల్లి మార్చి 17 (ప్రభాతవార్త) : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 2026 ట్రాన్స్‌జెండర్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని, ఇది ట్రాన్స్‌జెండర్ల అస్తిత్వంపై కేంద్రం చేస్తున్న అప్రకటిత యుద్ధమని తెలంగాణ ట్రాన్స్‌జెండర్ పీపుల్స్ అసోసియేషన్ , తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ధ్వజమెత్తాయి. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సంయుక్త సమావేశంలో ఈ బిల్లుకు వ్యతిరేక నిరసన గళం విప్పారు. సమావేశంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు మోనాలిసా మాట్లాడుతూ 2014లో సుప్రీంకోర్టు ఇచ్చిన చరిత్రాత్మక నల్సా తీర్పును గౌరవించకుండా కేంద్రం ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరిస్తోంది. స్వీయ గుర్తింపు హక్కును లాగేసుకోవడం రాజ్యాంగ ఉల్లంఘనే. హక్కులను కాలరాసే ఏ చట్టాన్నయినా తిప్పికొట్టడం మా ప్రాథమిక హక్కు అని స్పష్టం చేశారు. హక్కుల అణచివేత కొనసాగితే ప్రభుత్వం కాలగర్భంలో కలిసిపోతుందని ఆమె హెచ్చరించారు. ఆల్ ఇండియా ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ ప్రతినిధి రచన ముద్రబోయిన మాట్లాడుతూ, కొత్త నిబంధనలు ట్రాన్స్‌జెండర్లను మరింత వివక్షకు గురిచేసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఉనికిని కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాడతామని పిలుపునిచ్చారు. టిపి ఎస్ కె రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ట్రాన్స్‌జెండర్లకు సామాజిక, ఆర్థిక, రాజకీయ రక్షణ కల్పించాలే తప్ప అణచివేతకు గురిచేయకూడదని డిమాండ్ చేశారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ (ఇందిరా పార్క్) వద్ద భారీ నిరసన కార్యక్ర మం చేపట్టనున్నారు. త్వరలోనే మేధావులు, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాల సహకారంతో రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్ హక్కుల కార్యకర్తలు రింకు, పప్పీ, సోనా రాథోడ్, అక్షర, నిత్య, వాసవి, శృతి, సిల్కీ అప్పు, అభి తదితరులు పాల్గొని ప్లే కార్డ్స్ తో నిరసన తెలిపారు.

భాషా సాహిత్య సంస్కృతులను పరివ్యాప్తం చేసుకోవాలి : రామచంద్రరావు

పురస్కార గ్రహీతలతో రామచంద్రరావు, శివారెడ్డి, చెన్నయ్య, రామమూర్తి, శ్రీనివాసాచార్య తదితర అతిథులు

నాంపల్లి, మార్చి 17 ప్రభాతవార్త : నేటి అత్యాధునిక కృత్రిమమేథా వంటి సాంకేతిక పరిజ్ఞానయుగంలో తెలుగుభాష మౌలిక అంశాలను పరిరక్షించుకుంటూనే భాషా సాహిత్య సంస్కృతులను పరివ్యాప్తం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు అన్నారు. తెలుగుభాషను చిన్నచూపు చూస్తున్న కలంలో ఏర్పడిన సారస్వత పరిషత్తు మంచి కార్యక్రమాలు నిర్వహించడం హర్షదాయకమన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన 8 మంది ప్రముఖులకు పరిషత్తు అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన బొగ్గులకుంట సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో జరిగిన సభకు ఎన్.రామచంద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆత్మీయ అతిథులు డా. తిరుమల శ్రీనివాసాచార్య, మడుపు ప్రభాకరరావు, బి.గోపాలకృష్ణ, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య తదితరులతో కలిసి తెలంగాణ సారస్వత పరిషత్తు ధర్మనిధి పురస్కారాలకు ఎంపికైన గోపదాని రవీందర్‌కు డా. తిరుమల శ్రీనివాసాచార్య పురస్కారం; శైలజామిత్రకు తిరుమల స్వరాజ్యలక్ష్మి పురస్కారం; తుమ్మల వేదరావుకు డా. బిఎన్.శాస్త్రి పురస్కారం; డా. చీదెళ్ళ సీతాలక్ష్మికి ఆచార్య మడుపు కులశేఖరరావు పురస్కారం; కాసర్ల నరేష్‌రావుకు నారపరాజు రాఘవసీత పురస్కారం, పెద్దిరెడ్డి గణేష్‌కు బూర్గుల రంగనాథరావు పురస్కారం, బండారు విజయకు డా. కె.అంజిరెడ్డి పురస్కారం, వేదార్థం మధుసూదన శర్మకు తిరుకోవల్ శ్రీలక్ష్మి పురస్కారంతోపాటు ధర్మనిధి పురస్కారం కింద ఒక్కొక్కరికి 5వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. సభకు జె.చెన్నయ్య స్వాగతం పలుకగా పరిషత్తు కార్యక్రమ సమన్వయకర్త రింగు రామమూర్తి నిర్వహించారు.

ఫీల్‌ఖానా సెక్షన్ పరిధిలో కంచెలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

ఎఇ కార్యాలయంలో కూత వేటు దూరంలో కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లు

బేగంబజార్, మార్చి 17 ప్రభాతవార్త: బేగంబజార్ డివిజన్ పరిధిలోని ఫీల్‌ఖానా, డిఇ కార్యాలయం ఎదురుగా ఉన్న తోఫ్‌ఖానా, చేపలమార్కెట్ వెళ్లే రహదారిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మార్లు చుట్ట కంచెలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. మరికొన్ని చోట్ల ఏకంగా ట్రాన్స్‌ఫార్మార్లు అనుకుని వ్యాపారం చేస్తున్నారు. ఫీల్‌ఖానా ఎఇ సెక్షన్ పరిధిలోని అనేక చోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వైర్లు ప్రమాదకరంగా మారాయి.అసలే ఎండకాలం అధికారులు కేవలం కరెంట్ బిల్లులపై దృష్టి సారించడం తప్ప విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లకు చుట్టు కంచెలు ఏర్పాటు చేయించాలన్న ఆలోచన ఏమాత్రం కనిపించడంలేదు. పైన పేర్కొనబడిన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మార్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ఫీల్‌ఖానా, తోఫ్‌ఖానా, సంతోష్‌దాబా, ప్రక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మార్లుకు కంచలు లేకపోవడంతో ప్రజలు భయపడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఫీల్‌ఖానా ప్రాంతంలో ఉన్నవిద్యుత్ ట్రాన్స్‌ఫార్మార్ల వద్ద వ్యాపారులు ప్లాస్టిక్ కాగితాలు, చెత్తాచెదారాన్ని అక్కడ వేయడం మూలంగా గతంలో విద్యుత్ ప్రమాదం చోటు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. అధికారులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తుంటారు. అటు అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా బేగంబజార్ డివిజన్ ఇంజనీర్ స్పందించి విద్యుత్ చుట్టు కంచెలు ఏర్పాటు చేసే విధంగా ఎఇకి ఆదేశాలు జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సోషల్ వెల్ఫేర్ స్టాఫ్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

-పాల్గొన్న అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్



డైరీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త : షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ వార్షిక డైరీ 2026ను ఎస్సిడిడి అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ ఆవిష్కరించారు. మంగళవారం కమిషనర్ కార్యాలయంలోని అడిషనల్ డైరెక్టర్ ఛాంబర్‌లో డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ మాట్లాడుతూ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరీని రూపొందించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. డైరీ రూపకల్పన అంత ఆషామాషీ కాదని, భవిష్యత్తులో డైరీ కార్యచరణను ముందుగా చేపట్టాలని అసోసియేషన్ ప్రతినిధులకు సూచించారు. సమగ్ర సమాచారంతో డైరీ రూపొందించడం అభినందనీయమన్నారు. జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సిడిడి స్టాఫ్ అందరికీ డైరీ ఉపయోగకరంగా ఉంటుందని, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ జరగటం పట్ల అసోసియేషన్‌ను అభినందించారు. టిజి ఎస్సిడిడి ఎంఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ చరిత్రలో డైరీ రూపొందించేందుకు యావత్ రాష్ట్రంలోని 33 జిల్లాల మినిస్టీరియల్ స్టాఫ్ పడిన శ్రమ అంతా ఇంతా కాదని, వారి సహకారం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. నాలుగు నెలల శ్రమ ఫలితంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ డైరీ 2026ను రూపొందించడం గర్వంగా ఉందని, ఈ క్రెడిట్ అంతా మినిస్టీరియల్ స్టాఫ్‌కే దక్కుతుందని అన్నారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలిసారిగా రూపొందించిన డైరీకి అడగగానే సందేశాలను పంపించి ప్రోత్సహించిన ముఖ్యమంత్రికి, ఎస్సీడిడి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు, సెక్రటరీ సభ్యసాచి ఘోష్‌కు, అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్, ఎస్సీ కార్పొరేషన్ విసి అండ్ ఎండి హనుమంత్ నాయక్ తదితరులకు పేరుపేరునా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో కమిషనర్ కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, అసిస్టెంట్ డైరెక్టర్, అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు పి.శ్రీనివాస్, అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బలక్ష్మి, సీనియర్ సూపరింటెండెంట్‌లు అలీం, జి.బాలస్వామి రెడ్డి, ఈ.రత్నాకర్, జి.సంజీవ, వేణుగోపాల్, సాయి ప్రసన్న, కొమరయ్య, హెచ్‌ఓడి కార్యాలయ సీనియర్ స్టాఫ్ కళ్యాణ్ రామానంద్, సచిన్, రజని, రజిత, మేఘమాల, అశోక్, ప్రవీణ్, చంటి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యువతకు ఉన్నత విద్యామండలి కొత్త కోర్సులు

- యూజీ అండ్ పీజీ విద్యార్థుల కోసం 39 స్పెషల్ కోర్సులు

- టిసాట్ లైవ్ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

జూబ్లీహిల్స్, మార్చి 17, ప్రభాతవార్తః తెలంగాణ యువత కోసం ఉన్నత విద్యామండలి ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ఆధునిక సాంకేతికతకు అనుసంధానం చేస్తూ కొత్త కోర్సులు ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. యూజీ అండ్ పీజీ కోర్సెస్ న్యూ అండ్ ఎమెర్జింగ్ ఏరియాస్ అనే అంశంపై మంగళవారం టిసాట్ వేదికగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తాము ప్రతిపాదించే కొత్త కోర్సులకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. తెలంగాణలోని అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం సుమారు 39 ప్రత్యేక కోర్సులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి విజన్‌లో భాగమైన 2047 లక్ష్యాన్ని పూర్తి చేసే ప్రయత్నంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కొత్త కోర్సులను రూపొందించామన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 19 కోర్సులు, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం మరో 10 కోర్సులను తక్షణమే ఉపాధి కల్పించేవిగా ఆచరణలోకి తీసుకురానున్నామని, ఏఈడీపీ(అప్రెంటీస్ ఎనేబుల్డ్ డిగ్రీ ప్రొగ్రామ్స్)లో భాగంగా మరో 10 కోర్సులు ప్రవేశపెడుతామని స్పష్టం చేశారు. 2030 సంవత్సరానికీ మూడు లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో తెలంగాణాలోని వివిధ రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఏర్పడే అవకాశాలున్నాయని, ఆ ఉద్యోగాలను సాధించేందుకు తెలంగాణ యువతను సిద్ధం చేయాలన్న లక్ష్యంతో ఉన్నత విద్యామండలి పనిచేస్తుందని వివరించారు. కళాశాలల్లో క్వాలిటీ టీచింగ్, మానిటరింగ్, అకాడమిక్ పార్టిసిపేషన్, పరిశోధన తదితర అంశాలను తప్పనిసరిగా పాటించాలని ఛైర్మన్ సూచించారు. వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీ, డాటా సైన్స్ వంటి ప్రత్యేక కోర్సులలో విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు కల్పించే ప్రయత్నంలో భాగంగా యూనివర్సిటీలకు, ఆయా కళాశాలకు తగిన సలహాలుసూచనలు అందిస్తున్నామన్నారు. మండలి మరో వైస్ ఛైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులు కోర్సు పూర్తి చేయడంతో పాటు నైపుణ్యం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. నైపుణ్యం లేని చదువువల్ల ప్రయోజనం, ఉపాధి రెండూ ఉండవన్నారు. కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ మాట్లాడుతూ యూనివర్సిటీ లేదా కళాశాల తాము నిర్వహించే కోర్సులకు సంబంధించి ఖచ్చితంగా ల్యాబ్స్ నిర్వహించాలని సూచించారు. కొత్త కోర్సులు ప్రారంభించి వదిలివేయడమే కాకుండా వాటిపై తప్పని సరిగా తమ వైపు నుండి ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే చొరవతో ప్రభుత్వ భూమిని కాపాడిన అధికారులు

-ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక నేతలు

అత్తాపూర్ మార్చి 18, ప్రభాతవార్త : అత్తాపూర్‌లోని రాంబాగ్ సర్వే నంబరు 354/1, 354/2, 354/3లలో 2.34 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో హైడ్రా కాపాడింది. మంగళవారం రాంబాగ్, పాండురంగ నగర్, హుడా కాలనీ, అత్తాపూర్, నంది ముసలైగూడ, హైదర్‌గూడ, ఉప్పర్‌పల్లి, శాంతి నగర్ ప్రాంతాల ప్రజలు , భక్తులు దుర్గానగర్‌లోని నివాసంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి శాలువా సత్కరించారు.తమ పోరాటానికి మద్దతుగా నిలిచి అధికారులతో మాట్లాడి ప్రభుత్వ భూమిని రక్షించే విధంగా కృషి చేసినందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పట్టుదలతో సంబంధిత అధికారులకు సరైన సూచనలు చేసి ఆక్రమణలను తొలగించే విధంగా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఫలితం సాధ్యమైందని పేర్కొన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో మ్యాడం మధు,కాంగ్రెస్ నేతలు సామ ఇంద్రపాల్ రెడ్డి, అమరేందర్ రెడ్డి,భాస్కర్ గౌడ్,సురేష్ రెడ్డి,బిజెపి నేతలు మల్లారెడ్డి,కోమరయ్య,విజయ్,వెంకట్ రెడ్డి,బంటీ రాజు,గణేష్ ,అమర్ రెడ్డి,టిడిపి నేత రామేశ్వర్ రావు,బిఆర్ఎస్ నేతలు వనం శ్రీరామ్ రెడ్డి,కొలను సుభాష్ రెడ్డి,బాస్తీ వాసులు రాజు పహీల్వాన్,తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ డీఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించిన దృశ్యం

మెహిదీపట్నం, మార్చి 17,ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తాయని తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ డీఫ్ రాష్ట్ర అధ్యక్షుడు టి. చిరంజీవి అన్నారు. సోమవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషకరమని, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో టీఎస్‌సీఏడీ రాష్ట్ర కార్యదర్శి వల్లభనేని ప్రసాద్, డీఎస్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమోని వెంకటేష్ గౌడ్,ప్రతినిధులు ఇమ్రాన్, షకీల్ ఖాన్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు : ఎస్ఈ శ్రీనివాస్

మీరాలం ఈద్గాలో విద్యుత్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సౌత్ జోన్ ఎస్ఈ టి.శ్రీనివాస్

చార్మినార్, మార్చి 17 ప్రభాతవార్త : రంజాన్ పండుగ సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని చర్యలు తీసుకున్నామని టిజిఎస్‌పిటిసిఎల్ సౌత్ జోన్ ఎస్ఈ టి.శ్రీనివాస్ అన్నారు.చారిత్రక మీరాలం ఈద్గాతో పాటు మక్కామసీదులో రంజాన్ పండుగ రోజున వేలాది మంది ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించనున్నారు.కాగా ఎస్ఈ టి.శ్రీనివాస్ మంగళవారం చార్మినార్ డిఈ ఎం.శ్రీధర్,మీరాలం ఏడిఈ వెంకటేష్ గౌడ్‌తో కలిసి మీరాలం ఈద్గాలో విద్యుత్ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రక మీరాలం ఈద్గా లోపల ప్రాంతంతో పాటు బయట రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు,అదే విధంగా ప్రత్యేకంగా 315 కెవి సామర్థ్యం గల మొబైల్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.చారిత్రక మక్కామసీదులో ఉన్న నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు అదనంగా 500 కెవి సామర్థ్యం గల మొబైల్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను నెల కొల్పామని ఆయన తెలియజేశారు.ప్రజలు విద్యుత్‌కు సంబంధించిన సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు చేస్తే క్షేత్ర స్థాయిలోనే పరిష్కరిస్తారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫలక్‌నుమా ఏడిఈ రాజేందర్,మీరాలం ఏఈ శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

బిసి హాస్టల్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలి



బీసీ హాస్టల్ స్థలాన్ని కబ్జాలనుంచి కాపాడాలని అధికారులకు వినతి పత్రం అందిస్తున్న బస్తీ వాసులు

శేరిలింగంపల్లి, మార్చి 17 ప్రభాతవార్త శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్‌లోని మండల బీసీ బాలుర వసతి గృహం స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని గోపినగర్, బాపునగర్,నెహ్రూనగర్ సంక్షేమ సంఘం సభ్యులు డిమాండ్ చేవారు. ఈ మేరకు డిప్యూటి కలెక్టర్ ,శేరిలింగంపల్లి మండల తహశిల్దార్ మహిపాల్‌రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే,రంగారెడ్డిజిల్లా బీసీ డెవలప్‌మెంట్ అధికారి, డిప్యూటి డైరెక్టర్ కేశురాంలతో పాటు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌లకు వినతి పత్రాలు అందజేశారు. వసతి గృహం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం లేదని సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహానికి రక్షణ లేకపోవడంతో ప్రాంగణం కబ్జాలకు గురవుతుందని, ఇప్పటికై నా సంబందిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి శేరిలింగంపల్లి బీసీ బాలుర వసతి గృహం స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. సదరు అధికారులకు వినతి సమర్పిం చిన వారిలో గోపినగర్,బాపునగర్,నెహ్రూనగర్ బస్తీవాసులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసి పరారైన భర్త

సంజీవరెడ్డి నగర్, మార్చి 17, ప్రభాతవార్త: భార్యను హత్య చేసి పరారైన భర్త సంఘటన సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సనత్ నగర్ ఇన్స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం సనత్ నగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని జి. రేణుక (38), ఆమె భర్త నరేష్ (40) దంపతులు ఫతేనగర్‌లోని వాసవీ బృందావన్ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేసుకుంటూ కలిసి నివసిస్తున్నారు. వీరికి ముగ్గురు కుమార్తెలు. గత నాలుగు రోజులుగా రేణుక గుర్తు తెలియని వ్యక్తులతో ఫోన్‌లో మాట్లాడుతూ భర్త నరేష్‌తో గొడవ పడుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల మధ్య నరేష్ తన భార్య రేణుకతో గొడవపడి, ఆ గొడవలో కూరగాయల కత్తితో గొంతు కోసి హత్య చేసి పరారయ్యాడు. పిల్లలు బంధువులకు సమాచారం అందించగా, పోలీసులు క్లూ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

బంగారు ఉంగరం కాజేశాడు.. నకిలీది పెట్టి వెళ్లాడు

- సీఎంఆర్ జువెలరీలో బయటపడిన వైనం

జూబ్లీహిల్స్, మార్చి 17, ప్రభాతవార్తః నగల దుకాణానికి కొనడానికి వచ్చినట్లు నటించిన ఒక వ్యక్తి బంగారు ఉంగరం కాజేసుకెళ్లిన సంఘటన పంజాగుట్ట ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. వివరాల్లోకి వెళితే.. సోమాజీగూడలోని సిఎంఆర్ జువెలరీలో ఈ నెల 14న ఆడిటింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా 10.820 గ్రాముల బంగారు ఉంగరం స్థానంలో నకిలీ బంగారు ఉంగరం ఉండటాన్ని గుర్తించారు. దీంతో సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా 13వ తేదిన మధ్యాహ్నం మాస్క్ ధరించి వచ్చిన ఒక వ్యక్తి బాంగారు ఉంగరాలు కావాలంటూ వచ్చి బంగారు ఉంగరాన్ని కాజేసి దాని స్థానంలో నకిలీది పెట్టినట్లు గుర్తించారు. ఈ మేరకు స్టోర్ మేనేజర్ జ్యోతుల శ్రీనివాస్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ చెల్లింపు స్క్రీన్‌షాట్‌తో రూ. 73వేల ఉంగరం కాజేశాడు

జూబ్లీహిల్స్, మార్చి 17, ప్రభాతవార్తః జూబ్లీహిల్స్‌లోని వెగాశ్రీ జువెలర్స్‌ను మోసం చేసిన తరహాలోనే మరో నగల దుకాణాన్ని సైతం ఒక అగంతకుడు బురిడీ కొట్టించి రూ. 73వేల విలువైన ఉంగరాన్ని కాజేసిన సంఘటన ఇది. ఫిల్మ్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కార్తిక్ అనే వ్యక్తి ఆన్‌లైన్ చాట్ ద్వారా జూబ్లీహిల్స్‌లోని నివేరా డైమండ్స్ దుకాణాన్ని సంప్రదించాడు. 14 క్యారెట్ల బంగారంతో ప్రత్యేకంగా తయారు చేసిన ఉంగరాన్ని ఆర్డర్ చేశాడు. దుకాణ యూపిఐ ఐడీకి రూ. 73వేల చెల్లింపుకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను పంపాడు. అది నిజమని నమ్మిన దుకాణ సిబ్బంది రింగ్ తయారుచేసి అమీర్‌పేటలోని ఏఏఏ మాల్ వద్ద అతనికి అందజేశారు. తరువాత బ్యాంకు ఖాతా పరిశీలించగా రూ. 73వేలు జమ కాలేదని గుర్తించారు. దీంతో మోసపోయినట్లు గ్రహించి స్టోర్ అకౌంట్స్ మేనేజర్ మహమ్మద్ షజైబ్ ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫార్మా కంపెనీ బస్సు బోల్తా

-పదిమందికి స్వల్ప గాయాలు

శేరిలింగంపల్లి, మార్చి 17 ప్రభాతవార్త నగర శివార్లలోని మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ ప్రైవేటు ఫార్మా కంపెనీకి చెందిన మినీ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనతో బస్సులో ప్రయణిస్తున్న 10 మంది ఉద్యోగులకు స్వల్ప గాయాలయ్యాయి. వివరాలలోనికి వెళితే.. హైద్రాబాద్ లీ ఫార్మా కంపెనీకి చెందిన మినీ బస్సు ఉదయం కూకట్‌పల్లి నుంచి 10 మంది ఉద్యోగులతో గడ్డపోతారంలోని కంపెనీకి బయలుదేరింది. మార్గమధ్యంలో బాచుపల్లి సమీపంలోని ఓ మలుపు వద్దకు రాగానే బస్సు అదుపుతప్పి పక్కకు బోల్తాపడింది. దీంతో బస్సులోని ఉద్యోగులందరూ గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఎవరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబందించి మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



పవిత్ర రంజాన్ మాసంలో బోరబండ సైట్1లో గ్రేటర్ మాజీ ఉప మేయర్ బోరబండ మాజీ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో సహేరి నిర్వహిస్తున్న దృశ్యం

మహావీర్ జయంతికి రావాలని సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, జైన్ సేవా సంఘ్ ప్రతినిధులు

కంటోన్మెంట్, మార్చి 17 ప్రభాతవార్త: ఈ నెల 26వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించే భగవన్ మహావీర్ 2625 జయంతి వేడుకలకు హాజరు కావాలని కోరుతూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ ఆధ్వర్యంలో శ్రీ జైన్ సంఘ్ ప్రతినిధులు సిఎం రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జైన్ సేవా సంఘ్ చైర్మన్ యోగేష్ జైన్ అధ్యక్షులు ఉమేష్ జైన్, కార్యదర్శి విమల్ చంద్ జైన్ ప్రతినిధులు మహేందర్ జైన్, దిలీప్, అమీద్, ప్రవీణ్, సుమిత్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలు సిఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకుద ప్రభుత్వం అందజేస్తున్న ముఖ్య మంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. 5వ వార్డు ఓల్డ్ గాంధీ నగర్‌కు చెందిన సుబ్రమణ్యం సతీమణి శైలజా అనారోగ్యంతో బాధపడుతుంది. నిమ్స్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకునేందుకు మంజూరైన రూ.2.50 లక్షల ఎల్.ఓసీ మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే శ్రీగణేష్ చేతుల మీదుగా అందజేశారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

సత్యసాయి నిగమ్‌లో జెనెక్స్ స్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థినిలు.

యూసుఫ్‌గూడ, మార్చి 17, ప్రభాతవార్త : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని అల్లాపూర్ మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. గాయిత్రినగర్‌లోని జెనెక్స్ స్కూల్ 8వ వార్షికోత్సవ వేడుకలను సత్యసాయి నిగమమ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ పాల్గొన్నారు. చిన్నారులు వివిధ వేషాధారణల్లో ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా బాల రామాయణం నాటికతో చిన్నారులు సమాజానికి అవసరమయ్యే విధంగా సందేశాన్ని అందించారు. వివిధ పోటీలల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కారస్పాండెంట్ బి.శ్రీలత, సీఈఓ జితేంద్ర, మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జునరావు, వైస్ ప్రిన్సిపల్ భారతి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆధునిక రైతు బజార్ కోసం స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నిజాంపేట్, మార్చి 17, ప్రభాతవార్త

273 నిజాంపేట్ డివిజన్‌లో మోడర్న్ రైతు బజార్ ఏర్పాటు కోసం అధికారులు స్థల పరిశీలన చేపట్టారు. కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కేపీ వివేకానంద్, నిజాంపేట్ సర్కిల్ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్‌ల సూచన మేరకు సోమవారం కలెక్టర్, జోనల్ కమిషనర్‌లను కలిసి వినతిపత్రం సమర్పించారు. జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సాబేర్ అలీ సంబంధిత అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు బజార్ ఏర్పాటుకు అవసరమైన సౌకర్యాలపై చర్చించి, త్వరలోనే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వాకలపూడి రవికిరణ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళూరి ప్రదీప్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రగతినగర్‌కు ఉచిత మంజీరా నీటి పథకం విస్తరణకు వినతి

నిజాంపేట్, మార్చి 17, ప్రభాతవార్త

ఆల్విన్ మాజీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, ప్రగతినగర్ మరియు ఎన్ఎంసి సర్కిల్ నివాసుల తరఫున ఉచిత మంజీరా నీటి సరఫరా పథకాన్ని విస్తరించాలని కోరుతూ మంగళవారం అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. పొరుగు సర్కిళ్లైన కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో ఇప్పటికే నెలకు 20,000 లీటర్ల ఉచిత మంజీరా నీటి పథకం అమలులో ఉండగా, అదే విధంగా ప్రగతినగర్, ఎన్ఎంసి ప్రాంతానికి కూడా ఈ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, సి.ఎం.సి నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కోలన్ హనుమంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన ఈ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ మాజీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట కొండపై వెలసిన హిందూ దేవాలయాల విషయంలో ఉద్రిక్తత



స్థానికులు, బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

జగద్గిరిగుట్ట, మార్చి 17, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని జగద్గిరిగుట్ట కొండపై వెలసిన హిందూ దేవాలయాల విషయంలో ఉద్రిక్తత నెలకొంది. మండల ఆర్ఐ కలీం కబ్జాదారులకు మద్దతుగా వ్యవహరిస్తూ, ధర్మంగా ఉన్న దేవాలయాలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై స్థానికులు, బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ మండల డిప్యూటీ ఎమ్మార్వోకి, బీజేపీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సంబంధిత ఆర్ఐ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ సెల్ కోకన్వీనర్ రావుల శేషగిరి, మేడ్చల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, గరిగే శేఖర్ ముదిరాజ్, సదానందం, సురేష్ రెడ్డి, సిద్దిరాం రెడ్డి, 126 డివిజన్ బీజేపీ వైస్ ప్రెసిడెంట్ గండి రాజ యాదవ్, ప్రమోద్, అరుణ్, సోను సింగ్, రాజేందర్ రెడ్డి, రమేష్ యాదవ్, శ్రీహరి గుప్తా, శ్రీకాంత్ యాదవ్, కుమార్ యాదవ్, పరశురాం టెంపుల్ సభ్యులు, సహస్ర కాత్య వీరాంజనేయ స్వామి టెంపుల్ సభ్యులు, హిందూ ధర్మ రక్షక బంధువు రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ ఘటనపై అధికారులు తక్షణమే స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మహేంద్రహిల్స్‌లోని హౌజింగ్ బోర్డుకు కేటాయించిన స్థలంపై వాగ్వాదం

మహేంద్రహిల్స్‌లోని హౌజింగ్ బోర్డు స్థలానికి ప్రహారీగోడ వేసిన దృశ్యం

కంటోన్మెంట్, మార్చి 17 ప్రభాతవార్త: సికింద్రాబాద్ మారేడ్‌పల్లి మండలం మహేంద్రహిల్స్‌లోని సర్వే నెం 844బై1లో ఉన్న 312 ఎకరాల స్థలం ప్రభుత్వ రికార్డుల ప్రకారం ప్రభుత్వానికి చెందింది. వాటిలోని కొన్ని ఎకరాలను బాలికల గురుకుల పాఠశాల, జలమండలి, బుద్ధవిహార్, అమృత విద్యాలయం, బిసీ వెల్ఫేర్, బిఎస్ఎన్ఎల్, సిఖ్ వంటి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు కెటాయించింది. అదే విధంగా 18 ఎకరాల ఖాళీ స్థలాన్నీ 2008లో తెలంగాణ రాష్ట్ర హౌజింగ్ బోర్డుకు కెటాయించగా, ఈనెల 10వ తేదీన హౌజింగ్ బోర్డు ప్రిన్సిపల్ సెక్రెటరీ వి.పి.గౌతమ్, జిహెచ్ఎంసి కమీషనర్ కర్ణన్‌లు, ఇంజనీర్లు ఈఈ బాబు రావ్, నవీన్ కుమార్, శిరీష, ల్యాండ్ అక్విజేషన్ ఆఫీసర్ అధికారులు ఆ ప్రాంతాన్ని పర్యటించి వెంటనే ప్రహారీగోడను నిర్మించాలని ఆదేశాలు జారీ చేశారు. వెంటనే హౌజింగ్ ఇంజనీర్లు ప్రహారీగోడను నిర్మించేందుకు చర్యలు చేపడుతుండగా అ స్థలం తమదంటే తమదని ఓపైపు రక్షణ శాఖ అర్మీ అధికారులు, మరోపైపు ప్రైవేట్ వ్యక్తులు నిర్మాణం పనులను అడ్డుకొని అటు రెవెన్యూ, ఇటు పోలీస్ అధికారులతో సంప్రదింపులు జరపడంతో పాటు వాగ్వివాదానికి దిగుతున్నారు. హౌజింగ్ బోర్డుకు కెటాయించిన స్థలంలోని 3 ఫ్లాట్లను 166 జీవో ప్రకారం 2010లో హైదరాబాద్ జిల్లా డిఆర్ఓ (క్రమబద్ధీకరణ) రిజిస్ట్రేషన్ చేసినట్లు అధారపత్రాలతో 3 ఫ్లాట్ ఓనర్లు రెవెన్యూ, పోలీస్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. అదే విధంగా జిఎల్అర్ 405 ప్రకారం 43 ఎకరాల స్థలం కేంద్ర ప్రభుత్వానికి చెందిన రక్షణ శాఖకు చెందిందని హౌజింగ్ బోర్డుకు రెవెన్యూ శాఖ కెటాయించిన స్థలంలో అర్మీకి సంబంధించిన 8 ఎకరాల స్థలం తమదే అంటున్నారు.

శ్రీరామనవమి సందర్భంగా సమీక్షా సమావేశం...

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 17, ప్రభాతవార్త

కూకట్‌పల్లిలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి రామాలయంలో మంగళవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో రాబోయే శ్రీరామనవమికి సంబంధించి ఏర్పాట్లపై అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ శాంతిభద్రతలు అధికారులు పరస్పరం కోఆర్డినేషన్ చేసుకుని ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే భక్తులకు మంచినీరు సౌకర్యం, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని అలాగే శాంతి భద్రతల విషయంలో అనుక్షణం కూడా ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులు కూడా అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన మార్గంలో వెళ్లాలని కోరారు. దీనికి అనుగుణంగానే ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు నిర్మించాలని అన్నదానం దగ్గర ఎటువంటి ఇబ్బంది జరగకుండా స్టాల్స్ ఎక్కువ ఏర్పాట్లు చేయాలని సమీక్షలో ఆలయ అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, శాంతిభద్రతలు, ట్రాఫిక్ మొదలగు అన్ని విభాగాల అధికారులు మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ చైర్మన్ ఎన్. శ్రీనివాసరావు (తులసిరావు) సూర్యారావు, ఆనందరావు, మర్యాద అశోక్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్మీ,హౌజింగ్ బోర్డు అధికారులతో సమావేశమైన రెవెన్యూ,పోలీస్ అధికారులు

హౌజింగ్ బోర్డు అర్మీ,పోలీస్ అధికారులతో సమావేశమైన తహశీల్దార్ అసదుల్లాఖాన్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 17 ప్రభాతవార్త: సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లోని సర్వే నెం 844బై1లో ఉన్న 18 ఎకరాల ఖాళీ స్థలాన్ని హౌజింగ్ బోర్డుకు కెటాయించినట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ 2008లో ఉత్తర్వులు జారీ చేశారు. అ శాఖకు కెటాయించిన స్థలాన్ని తమ అధీనంలో ఏర్పాటు చేసుకునేందుకు ఈ నెల 14 నుంచి ప్రహారీగోడ నిర్మించేందుకు (కంచె) ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తుండగా అ స్థలం తమదని రక్షణ శాఖ అభ్యంతరాలు తెలుపడంతో మంగళవారం మారేడ్‌పల్లి తహాశీల్ధార్ అసదుల్లాఖాన్ సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రక్షణ శాఖ, రెవెన్యూ రికార్డులపై జాయింట్ సర్వే నిర్వహించి వారి వారి శాఖలకు అప్పగిస్తామని తహాశీల్ధార్ అసదుల్లాఖాన్ సూచించారు. అందుకు అ రెండు శాఖలు ఒప్పుకోవడంతో పరిస్థితి సద్దుమనిగింది. ఈ సమావేశంలో తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హౌజింగ్ బోర్డు ఈఈ బాబురావ్, ఏఈ నవీన్, మండల సర్వేయర్ శ్రీనివాస్ చారి, అర్ఐ.మోహన్‌లతో పాటు అర్మీ అధికారులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి తలసాని పరామర్శ

కుశ్వంత్ సింగ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తలసాని

సంజీవరెడ్డి నగర్, మార్చి 17, ప్రభాతవార్త: అమీర్‌పేటకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కుశ్వంత్ సింగ్ మాతృమూర్తి బిశ్వేశ్వర్ కౌర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం వారి నివాసానికి వెళ్లి, కుశ్వంత్ సింగ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుశ్వంత్ సింగ్, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నామన సంతోష్ మణికుమార్, నాయకులు జోగిందర్ సింగ్, దర్శన్ సింగ్, చన్నీసింగ్, నర్సింహ, సుమిత్ సింగ్ పాల్గొన్నారు.

ఘనంగా ఏటీఏఈఈ చెస్ టోర్నమెంట్

గెలుపొందిన విజేతలతో ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సంతోష్ తదితరులు

హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త: అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్(ఏటిఏఈఈ) ఆధ్వర్యంలో మంగళవారం ఎర్రమంజిల్‌లోని ఇంజనీర్స్ భవన్‌లో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈపోటీల్లో వివిధ డిపార్ట్మెంట్‌లకి చెందిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. ఈసందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసా నికి, నిర్ణయ సామర్థ్యానికి మరియు ఆరోగ్యకరమైన పోటీ భావనకు ఎంతో ముఖ్యమైనవి అనే ఉద్దేశంతో ఈ పోటీ లు నిర్వహించబడ్డాయని అన్నారు. ఉద్యోగులు పని ఒత్తి డికి గురి కాకుండా ఉండాలంటే క్రీడల్లో పాల్గొనాలని పిలు పునిచ్చారు. ఈపోటీలలో విజేతలైన ప్రతిభ, జ్ఞానదీప్తి, రాము, వివేక్ తదితరులకు ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సంతోష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ప్రదీప్ బహుమతులు అందజేశారు.

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక

కిషన్‌బాగ్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి క్యామ మల్లేశం, బహదూర్‌పుర నియోజకవర్గం యూత్ బిఆర్ఎస్ అధ్యక్షులు సాయి కిరణ్

చార్మినార్, మార్చి 17 ప్రభాతవార్త : ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకని ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాలను జరుపుకుంటున్నారని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి క్యామ మల్లేశం, బహదూర్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అధ్యక్షులు సి.ఎన్.సాయి కిరణ్ అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మంగళవారం సాయంత్రం బహదూర్‌పుర నియోజకవర్గం, కిషన్‌బాగ్ డివిజన్ బిఆర్ఎస్ కార్యాలయం వద్ద జరిగిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు అన్ని వర్గాల ప్రజల ఐక్యతకు వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. ఇఫ్తార్ విందులో బహదూర్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మీర్ ఇనాయత్ అలీ బాక్రి, కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు రాకేష్, సయ్యద్ షాబుద్దీన్, సయ్యద్అహ్మద్ బాయి. యూసుఫ్, కురుమ సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పరాభవం కూడా ఒక బహుమానమే : హాస్యబ్రహ్మ శంకర నారాయణ

ఉగాది సందర్భంగా కవులకు సత్కారం చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌సభ్యులు

శేరిలింగంపల్లి, మార్చి 17 ప్రభాతవార్త

పరాభవ నామసంవత్సరంలో అన్నీ పరాభవాలే జరుగుతాయని భయపడాల్సిన అవసరం లేదని, ఒక్కోసారి అవమానం కూడా ఒక బహుమానమవుతుందని హాస్యబ్రహ్మ శంకర నారాయణ అన్నారు. పరాభవ నామసంవత్సర ఉగాదిని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందానగర్‌లోని శ్రీశ్రీశ్రీ విశాఖ శారదాపీఠ పాలిత శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవాలయ ప్రాంగణంలో పాలకమండలి సారథ్యంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన సత్యసాయి జ్యోతి ప్రదీపన చేసి ప్రారంభించారు. ఈ కవి సమ్మేళానికి కళాసింధూ డాక్టర్ ఆలపాటి అధ్యక్షత వహించి రసవత్తరంగా కొనసాగించారు. ముఖ్యఅతిథిగా హాజరైన హాస్యబ్రహ్మ శంకర నారాయణ మాట్లాడుతూ.. మన్మధ నామ సంవత్సరంలో అందరూ మన్మధులయ్యారా, రాక్షస నామ సంవత్సరంలో అందరూ రాక్షసులయ్యారా అని చమత్కరించారు. పరాభవ నామవత్సరం కూడా అందరికీ శుభమే జరుగుతుందన్నారు. ఉగాదికి పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలు నిర్వహించుకోవడం అనాదిగా వస్తున్న సనాతన సంప్రదాయమన్నారు. అతిథులు చిత్ర కవితా సామ్రాట్ చింతా రామకృష్ణారావు, వి.ఎస్ ఆర్ సోమయాజులు, అర్కిటెక్ట్ ఎందూరి సురేశ్ బాబు హాజరై ప్రసంగించారు. ఉగాది వసంతంలో మావిచిగురులు తినిన కోయిల ఎలా హృద్యంగా కూస్తూ ఉంటుందో కవి కూడా నిరంతరం రసాత్మకమైన తన కవితాగానంతో అందరినీ ఆనందడోలికల్లో ముంచేత్తుతూ హృదయాలను పరవశింపచేస్తుంటాడన్నారు. ఈ సందర్భంగా సుప్రసిద్ధులైన దాదాపు అర్థశతక కవులు తమ కవితా మాధుర్యాన్ని పంచి శ్రోతలను మంత్ర ముగ్ధులను చేశారు. అనంతరం అతిదులను, కవులను సంప్రదాయ బద్ధంగా వేదమంత్రాల నడుమ శాలువ, పగడీ, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పాలక మండలి సభ్యులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మీ, వాణి సాంబశివరావు, ఉమా చంద్రశేఖర్, అమ్మయ్యచౌదరి, శివరామకృష్ణ, జనార్థన్, జీవీరావు, జిల్ మల్లేశ్, నందూరి వెంకటేశ్వరరాజు, శివరామరెడ్డిలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మందుల సామ్యూల్‌పై దాడిని ఖండిస్తూ నిరసన

నిరసన తెలుపుతున్న నాయకులు

జగద్గిరిగుట్ట, మార్చి 17, ప్రభాతవార్త

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌పై ఆర్ఎస్ఎస్, బీజేపీ గుండాలపై దాడిని నిరసిస్తూ మంగళవారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మందుల సామ్యూల్ పైన ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు పరుష పదజాలంతో తిట్టుకుంటూ ఇంటిపైన దాడి చేయడం అనాగరికమైన చర్యని అన్నారు. రాష్ట్రంలో బిజెపి చేస్తున్నటువంటి కుల రాజకీయాలని బ్రాహ్మణులను తిడితే మొత్తం హిందూ మతాన్ని తిట్టినట్టు ప్రచారం చేసుకోవడం ఈ రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పడమేనని ఇలాంటి సంఘటనలు జరగడం వెనకాల మనువాద గుండాల హస్తముందని దీనికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లాంటి వాళ్ళ మాటలు కూడా తోడ్పాటు ఇస్తున్నాయని అన్నారు. హిందూ మతం పేరుతోటి దాడులు చేయడం మతాన్ని రాజకీయంగా వాడుకోవడం, హిందూ మతం అంటే కేవలం బిజెపి అన్నట్టు ప్రచారం చేసుకోవడం హిందూ మతాన్ని కించపరచడమేనని అన్నారు. ఈ కుట్ర దాడి వెనకాల ఉన్న వారందరూ రాష్ట్రంలోని దళిత బహుజనులకు క్షమాపణలు చెప్పాలని, దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బెయిల్ రాకుండా చేయాలని లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత బహుజనులతో పాటు సిపిఐ కూడా బిజెపికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సీనియర్ నాయకులు లింగయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న మాదిగ, జర్నలిస్టు నాయకులు రామస్వామి, తొండ వెంకట్, గణేష్, నరేష్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు బాబు, వల్లూరి బాబు, వెంకటేష్, సోమయ్య, హిందూ బిసి మహాసభ నాయకులు నరహరి, జై భీమ్ నాయకులు అల్వాల భాస్కర్, పరుశరాములు, అశోక్, అరుణ్, సిపిఐ నాయకులు ఇమామ్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన జరగాలి.. ఇళ్ల తొలగింపు ఆపాలి

సమావేశంలో ప్రసంగిస్తున్న యూడీఎఫ్ కన్వీనర్ ఎం. శ్రీనివాస్, హెచ్‌సీఎఫ్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి వీరయ్య

చిక్కడపల్లి మార్చి 17, ప్రభాతవార్త : మూసీ నది ప్రక్షాళన పేరుతో వేల సంఖ్యలో నిరుపేదల ఇళ్లను తొలగించడం సరికాదని హైదరాబాద్ సిటిజన్ ఫోరం , అర్బన్ డెవలప్ మెంట్ ఫోరం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. మంగళవారం బాగ్ లింగంపల్లి హెచ్‌సీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూడీఎఫ్ కన్వీనర్ ఎం. శ్రీనివాస్, హెచ్‌సీఎఫ్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి వీరయ్య తదితరులు మాట్లాడారు. మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా బఫర్ జోన్ పేరుతో సుమారు 10,017 ఇళ్లను (రివర్ బెడ్‌లో 2166, బఫర్‌లో 7851) తొలగించాలని ప్రభుత్వం భావించడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. నది ప్రవాహానికి ఆటంకంగా ఉన్న ఇళ్లను తొలగించాల్సి వస్తే, వారికి ఇచ్చే ప్రత్యామ్నాయంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. సుందరీకరణ కోసం ఇంత భారీ స్థాయిలో పేదల ఇళ్లను కూల్చివేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గత 12 ఏళ్లగా మూసీలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, మురుగు కంపు తగ్గకపోగా ప్రచార కంపు మాత్రం పెరిగిందని నేతలు విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా 8,594 ఇళ్లను తొలగించాలని ప్లాన్ చేసిందని, ఇళ్ల తొలగింపుకు కేసీఆర్ అంగీకరించలేదని ఇప్పుడు కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదమని వారు పేర్కొన్నారు. బస్తీలు, కాలనీల ప్రజలతో చర్చించి, వారి అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే అభివృద్ధి ప్రణాళికలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు అన్యాయం జరగకుండా మూసీని శుద్ధి చేసే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని వారు కోరారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళలు

జీడిమెట్ల, మార్చి 17, ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తాజా మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు. మంగళవారం సూరారం కాలనీ లూయిస్ బ్రెయిలీ భవన్‌లో నిర్వహించినటువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి తాజా మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అదేవిధంగా పురుషులతో పాటుగా అన్ని విభాగాల్లో సమానంగా పోటీపడుతూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, డ్వాక్రా గ్రూప్ సంఘాల ప్రెసిడెంట్లు ఆసియా, సత్యవాణి, పద్మ గౌడ్, వినోద, సుకన్య, మంగ, కుర్షిద్ బేగం, జయ, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

Lost & Found

★ దివ్యాంజలిరెడ్డిగారి పాస్పోర్ట్ నం. X7130199 హైదరాబాద్‌లో ఇల్లు మారుతున్నప్పుడు పోయింది. దొరికితే 7032210421 సంప్రదించండి. (Ro.No. 47652)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, ఆదిబట్ల, సర్కిల్-15, హైదరాబాద్
ఇ-మెయిల్- eec15adibatla@gmail.com
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

టెండరు ప్రకటన నం. 03/EEC-15/ADB/GHMC/Tenders/2025-26 తేది: 17.03.2026.

4 పనుల నిమిత్తం ప్రమరింపబడుతోంది. "1. GHMC,శంషాబాద్ జోన్, ఆదిబట్ల సర్కిల్-15, ఆదిబట్ల సర్కిల్ కార్యాలయంకు ఇంజనీరింగ్ సెక్షన్ యొక్క పునర్నిర్మాణం మరియు మరమ్మతులు. 2) తోర్రూర్ డివిజన్ (53) శ్రీ గణేష్‌నగర్ కాలనీ వద్ద UGD లైన్ వేయుట. 3) అదే డివిజన్‌లో రాగన్నగూడ టీమ్ గణేశ్ నగర్ కాలనీ సిసి రోడ్ వేయుట. 4) GHMC, శంషాబాద్ జోన్, ఆదిబట్ల సర్కిల్, తుర్కయాంజాల్ డివిజన్ (56) వద్ద వెంకటేశ్వర కాలనీ రోడ్ నం.08 వద్ద Ugd పైప్ లైన్ వేయుట. https://tender.telangana.gov.in/login.html వద్ద లాగింగ్ ద్వారా వివరాలు చూడవచ్చును. ఈవెంట్స్ వివరాలు ఈ క్రింది విధంగా : ఈవెంట్స్, 4 పనులు మాత్రమే: క్ర.సం. 01 నుండి 04 మొత్తం 58.30 లక్షలు. ప్రారంభ తేది మరియు సమయం: 18.03.2026 మ.01.00గం. డౌన్‌లోడ్ ముగింపు తేది మరియు సమయం: 25.03.2026 మ.01.00గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 25.03.2026 మ.01.00గం. బిడ్ తెరచు తేది మరియు సమయం: 25.03.2026 మ.01.30గం. సంబంధిత అధికారి చిరునామా: శ్రీ కె.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆదిబట్ల, సర్కిల్-15, శంషాబాద్ జోన్, GHMC, హైదరాబాద్. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in/login.html వద్ద చూడవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆదిబట్ల సర్కిల్-15, GHMC.

DIPR.NO.17207-PP/CL/ADVT/1/2025-26 తేది: 17.03.2026

ఇందిరా నగర్‌లో బండి రమేష్ పాదయాత్ర...



పాదయాత్రలో భాగంగా స్థానికులతో మాట్లాడుతున్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 17, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ఇంద్రానగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఇటీవల ముఖ్యమంత్రి కూకట్‌పల్లి వచ్చిన సందర్భంలో ఇక్కడ సమస్యలపై స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు బండి రమేష్ బస్తీలో పాదయాత్ర చేపట్టారు. డ్రైనేజీ లైన్, త్రాగునీరు, రహదారులు ప్రధాన సమస్యలుగా ఉన్నాయని, కొత్తగా విద్యుత్ మీటర్లు ఇవ్వడం లేదని స్థానికులు రమేష్‌కి విన్నవించారు. డ్రైనేజీ పైప్‌లైన్ కోసం గతంలోనే అనుమతులు లభించాయని అయితే ఈ పనులను మధ్యలో ఆపివేయడం జరిగిందని వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ అనుమతులు ఉన్నంతవరకు పనులను వెంటనే పూర్తి చేయాలని రమేష్ అధికారులకు సూచించారు. కాగా ఈబస్తీతో పాటు ఐడిపిఎల్‌కు చెందిన స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి అమ్మి సొమ్ము చేసుకున్నారని స్థానికులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఐపిఎల్ భూములు కబ్జాపై ప్రభుత్వం ఇప్పటికే విచారణ చేపట్టిందన్నారు. విచారణ పూర్తయి నివేదిక రాగానే కబ్జాలో ఎవరున్నా ఎంతటి వారైనా పార్టీలకతీతంగా కబ్జాదారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కబ్జా స్థలాన్ని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మధు గౌడ్, సోను, పులి శివ గౌడ్, మధు, నరేందర్, తిరుపతయ్య , సత్యం, శంకర్ గౌడ్, ఏ రాజు, బి రాజు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
CAUTION NOTICE

It is hereby informed to the general public that my client Sri. Kandadi Yadireddy, S/o. Late Narsa Reddy, R/o. NCL North-9, Kompally Village, Quthbullapur Mandal, Medchal Malkajgiri District, is the absolute owner and possessor of land bearing Sy. No. 136, admeasuring Ac. 1-00 Gunta, situated at Bahdarpally Village, G.M. Dundigal Mandal, Medchal Malkajgiri District. The said property was purchased by my client through a Registered Sale Deed bearing Document No. 6810 of 2012, dated 26-06-2012, registered at the S.R.O., Dundigal, from his vendors Sri. Shivunoori Pedda Narsimha and others, for valid sale consideration.

It is submitted that my client lost the original Sale Deed bearing Document No. 6810 of 2012 on 20-02-2026, while shifting his residence. Despite his best efforts, he has been unable to trace the said original document. A police complaint in this regard has been lodged, and the Dundigal Police have issued a Loss Certificate bearing No. 15202602261739431444 dated 04-03-2026.

It is further informed that if any person finds or traces the above-mentioned original Sale Deed, they are requested to kindly inform the undersigned within 15 days from the date of publication of this notice.

If any person attempts to misuse the said original Sale Deed, my client will be constrained to initiate appropriate legal proceedings against such person(s) in accordance with law.

Sd/-P.V. ANAND MUDALIAR
Advocate
Flat No. 206,A-Block, 2nd Floor, Prajay Apartment, behind Malnadu Hostel, Kompally, Medchal Malkajgiri District. **Ph: 9160564217**

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD
O.S.No. 37 of 2026

Between:
Vendekode Sharampally Linga Reddy & Others
...Plaintiffs
And
1) The Tahsildar, Trimulgherry Mandal, Sec'bad
2) All Concerned
...Defendants

To
All Concerned (Defendant No.2)

Please take notice that the Plaintiffs herein filed the above suit against the Defendants herein for Declaration to declare the Plaintiffs as the legal heirs of the deceased Smt. Sharampally Prameela who died on 16-09-2025 and the said suit is posted to 20-03-2026 for your appearance. If you fail to appear before the above said Court on 20-03-2026 at 10-30 A.M. the case will be decided in your absence.

//By the Order of the Court//
L.SRINIVAS PATEL
(TS-1077/1994)
Advocate
Office at H.No.8-1-100/111, Shivajinagar
Secunderabad-500 003 (T.S.)
EMID: patelsrinivas465@gmail.com
Mobile No.9866648637

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR
C.M.A.No. 105 of 2022

Between:
Kothakurma Suramma and others
...Appellants
And
Kothakurma Shiva Kumar and another
..Respondents

To,
R-2. Yashwanth Reddy S/o. Prabhakar Reddy, Aged about 38 years, Occ: Business, R/o. Nadurgul Village, Balapur Mandal, Ranga Reddy District

Take notice that the appellants herein filed the above CMA being aggrieved by the orders passed by the IInd Addl. Senior Civil Judge, Ranga Reddy District at L.B.Nagar passed in I.A.No.332 of 2022 in O.S.No.313 of 2022 dated 29-07-2022. The above appeal is posted on 25-03-2026at 10:30 A.M. for your appearance. You may appear in person or through Advocate, otherwise the proceedings may proceed in your absence.

// BY ORDER OF THE COURT //
Sd/-M/s.K.RAJ REDDY
(AP 646/1990)
B.MADHUSUDHAN REDDY
B. SRISHAILAM
P. SAMPATH KUMAR
Advocates
OFF: 17-1-386/SN/16&/16/1, S.N.Reddy Nagar, Sama Saraswathi Garden Lane, Champapet, Saidabad-59
Counsel for Appellants

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE: AT; MEDCHAL-MALKAJGIRI
O.S.No.192 of 2026.

BETWEEN:
1. Donoju Sharadha W/o Late Donoju Ramarao,
2. Donoju Venkata Naga Satyadev S/o Late Donoju Ramarao,
3. Donoju Nandana Sri S/o Late Donoju Ramarao,

Resident, H. No. Plot No. 17, G R Reddy Nagar Colony, Jammigadda, Near Water Tank Kapra Ecil Post Mandal Medchal Malkajgiri District Telangana-500062.
.......PLAINTIFFS
AND
1.The Tahsildar, Keesara Mandal, Medchal-malkajgiri District. Telangana State.
2. All Concerned.
.....DEFENDANTS

1. That the above said Plaintiffs have filed suit for Declaration of Legal heirs.
2. It is hereby inform that the said Matter is posted on 31-03-2026 and the above said persons i.e. Defendants are hereby directed to appear themselves with objection or through their counsel.In the absence of non-appearance the matter will be adjudicated due following the process as per law.

// AS PER THE ORDER OF HON'BLE COURT //
VAMSHI
ADVOCATE
H.No.5-1, Ghatkesar Mandal, Annojiguda Village, Medchal- Malkajgiri 501301.
8185851943

నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

సీఐని సన్మానిస్తున్న వెంకటేశ్వర్‌రావు, శ్రీశైలం తదితరులు

హుడాకాంప్లెక్స్,17 మార్చి, ప్రభాతవార్త : సరూర్‌నగర్ పోలీస్టే షన్ నూతన ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న శ్రీశైలంను గడ్డిఅన్నారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీనియర్ నాయకుడు బిబినేపల్లి వెంకటేశ్వర్‌రావు, మాజీ కౌన్సిలర్ రమేష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి : బాబు శ్రీనివాస్

మహిళాలకు రంజాన్ కానుకలను పంపిణీ చేస్తున్న బాబు శ్రీనివాస్ తదితరులు.

మలక్ పేట, మార్చి 17, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుం దని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బాబు శ్రీనివాస్ పేర్కొన్నారు. మలక్ పేట్ లో జరిగిన కార్యక్రమంలో పలువురు మహిళలకు రంజాన్ కానుకలను ఆయన అందజేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో పాటు పడుతున్నా రని పేర్కొన్నారు. పండుగలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి : డీజీఎం కృష్ణమోహన్

జలమండలి డిజిఎం కృష్ణమోహన్ ను సన్మానిస్తున్న శ్రీ పోచమ్మ ఆలయం కమిటీ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ తదితరులు

మలక్ పేట,మార్చి 17, ప్రభాతవార్త:

ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తామని ముసారాంబాగ్ సర్కిల్ జలమండలి డిజిఎం కృష్ణమోహన్ పేర్కొ న్నారు. స్థానిక సమస్యలు తెలుసుకోవడానికి విచ్చేసిన డిజిఎం కృష్ణమోహన్ ను శ్రీ పోచమ్మ దేవాలయం కమిటీ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ దేవాలయంలోకి ఆహ్వానించి వారితో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం డిజిఎం కృష్ణమోహన్ కు పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా డిజిఎం కృష్ణమోహన్ మాట్లాడుతూ స్థానిక సమస్యలను పరిష్కరించడానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తామని తెలిపారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్య లను తమ దృష్టికి తీసుకురావాలని, తక్షణమే వాటిని పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాటికొండ శ్యామ్, డాక్టర్ లక్ష్మణ్, చెగిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, రామకృష్ణ, చౌకి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

20న దిల్‌షుక్ నగర్ ఆర్టీసీ డిపో నుంచి పుణ్యక్షేత్రాలకు బస్సు సౌకర్యం : డిపో మేనేజర్ సమత

మలక్ పేట , మార్చి 17, ప్రభాతవార్త:

దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో నుంచి మార్చి 20వ తేదీ రాత్రి 9గంటలకు భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, పర్ణశా ల సందర్శన కోసం బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరి గిందని దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సమత ఒ ప్రకటన లో తెలిపారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విహార యాత్ర (ట్రిప్పు వెళ్లుటకు బస్సును ఏర్పాటు చేయడం తో పాటు బుకింగ్ లను కూడా మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. మార్చ్ 20వతేదీ తేదీ శుక్రవారం రాత్రి 9గంటలకు దిల్ షుక్ నగర్ సిటీ డిపో నుండీ ఒక్కరోజులో భద్రాచలం సీతారామ చంద్రస్వామి ఆలయం, పర్ణశాల తదితర ప్రాంతాలను సందర్శిం చడం కోసం బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. టికెట్ చార్జీలు చార్జీలు పెద్దలకు రూ1500/పిల్లలకు రూ 800/ మాత్రమేనని చెప్పారు.40 మంది కెపాసిటీ గల మెట్రో డీలక్స్ బ స్సును ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ప్రజలుఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆసక్తి గల వా రు దిల్ షుక్ నగర్ సిటీ డిపో యొక్క ఫోన్ నెంబర్‌లలో బుచ్చి రెడ్డి 7989928321లలో సంప్రదించాలని పేర్కొన్నారు.బుకిం గ్ లు ప్రారంభంఅయ్యాయని, కావున బుకింగ్ చేసుకోవాలని కోరారు.

స్థానిక ప్రజా సమస్యలపై పోరుబాటు : బిజెపి

ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజుకు వినతి పత్రం సమర్పిస్తున్న హబ్సిగూడ బిజెపి నేతలు

రామంతాపూర్, మార్చి 17 ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు హబ్సిగూడ డివిజన్ బిజెపి కమిటి ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి నేతలు పలువురు అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించారు. బిజెపి డివిజన్ కార్యదర్శి ఎల్లాచారి ఆధ్వర్యంలో డిప్యూటి కమిషనర్ రాజు, తహసీల్దార్ ఫూల్ సింగ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ మాజీ కన్వీనర్ చింతోజు శ్రీనివా సచారి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయడం లేదన్నారు. యువతకు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి తదితర పథకాలు ఇవ్వడం లేదన్నారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు అందడం లేదన్నారు. ప్రజలకు రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరారుర. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిండేరు హనుమంతరావు, రాష్ట్ర నాయకులు వి. సోమశేఖర్ గౌడ్, బి.రఘుపతి గౌడ్, జిల్లెల్ల రవీందర్ రెడ్డి, గడ్డం సాయి కిరణ్, ప్రధాన కార్యదర్శి చింతకిం ది ప్రవీణ్, బండి పద్మ, సాదినేని గీత, గ్యార రవీందర్, భానోత్ రమేష్ నాయక్, అల్కాపురి సురేష్, కట్ట భాస్కర్, పెంటవల్లి వెంకన్న, సోమ శ్రీనివాస్ గుప్త ,దారం వెంకటేష్ గుప్తా, పిసరి శంకర్, పుచ్చల అశోక్ ,ఇలిటం నరసింహారెడ్డి ,కల్మకల లింగం ఉలిగొండ నారాయణదాసు, గడ్డం వెంకట్ సాయి పాల్గొన్నారు.

పట్టుదలతో కృషి చేస్తే అనుకున్న గమ్యం చేరుతారు

-జవహర్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్

కుషాయిగూడ, మార్చి 17, ప్రభాతవార్త

ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఇన్స్పెక్టర్ శివశంకర్ లయన్ జ్యోతిర్మయాచారి,..

పట్టుదలతో కృషి చేస్తే అనుకున్న గమ్యాన్ని సాధించగలుగు తామని జవహర్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శివశంకర్ గౌడ్ పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ నేషనల్ సర్వీస్ స్కీమ్ కార్యక్ర మంలో భాగంగా ఉస్మానియా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ బృందం ఆధ్వర్యంలో కాప్రా సర్కిల్ పరిధిలోని కుషాయిగూడ జై జవాన్ కాలనీ కాప్రా ఈసీ ఐఎల్ ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ శివశంకర్ తో పాటు విశిష్ట అతిథిగా లైవ్ క్లబ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ అధ్యక్షులు కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాప్రా విశ్వకర్మ ట్రస్ట్ చీఫ్ అడ్వైజర్ లయన్ చారి కుషాయి గూడ సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న లు హాజరయ్యారు. ఉస్మాని యా ప్రిన్సిపల్ ప్రొ ప్రొఫెసర్ కరుణాసాగర్, వైస్ ప్రిన్సి పల్ ప్రొఫెసర్ రమాదేవి లు హాజరయ్యారు. ఈ సందర్భం గా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఓడిపోయామని నిరాశ పడకుం డా గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. ట్రాఫిక్ భద్రత గురించి వివరించారు శ్రద్ధ హెల్మెట్లు పై ఉండాలన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలు కాపాడుకోగలుగుతా మని ప్రతికి ఇంటికి రావడం అనేది నేర్చుకోవాలన్నారు. అరేయ్ లైవ్ అనే కార్యక్రమం విస్తృతంగా చేపడుతున్నా మన్నారు. యువత తో సాధ్యం కానిదేమీ లేదు అన్నారు. లయన్ వడ్లోజు జ్యోతిర్మయ చారి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను మాత్రమే అభ్యసించాలన్నారు. మానవీ యత విలువలు కలిగిన విద్యను పొంది భారత దేశ రక్షణకై ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడాలన్నారు. విద్య అంటే సర్టి ఫికెట్లు మాత్రమే కాదు అని జీవితాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్, ఉస్మానియా ప్రొఫెసర్ డాక్టర్ నరేష్ , ఏఎస్ఐ గోపాల్ గౌడ్ విశ్వకర్మ ట్రస్ట్ చైర్మన్ కలకొండ బిక్షపతి ,విశ్వకర్మ ట్రస్ట్ స్థలదాత మారోజు నరసింహ చారి ఎన్ఎస్ఎస్ విద్యార్థి బృందం పాల్గొన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

-జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డికి వినతి

తుర్కయంజాల్ మార్చి17,ప్రభాతవార్త

తుర్కయంజాల్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు ఎలిమినేటి నర సింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదిభట్ల సర్కిల్ తురకయంజాల్ డివిజన్ వార్డు కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ కు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చని హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ కి బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందజేశారు. తుర్కయంజాల్ మున్సి పాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి మం గళవారం మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదని అన్నారు. యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదని ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హా మీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, అర్హులైన లబ్దిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కాలేదని, ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, కొండ్రు పురుషోత్తం, బచ్చిగళ్ళ రమేష్, నోముల కార్తీక్, మల్లెల ప్రేమ్, సురేష్, నందగిరి సురేష్ గౌడ్,సాగర్ తదితరులు పాల్గొన్నారు

ఉప్పల్‌లో ఎంఎంసి కార్యాలయం స్థలం పరిశీలించిన నేతలు

-రూ.98 కోట్లతో ఎంఎంసి ఆఫీసు.. పది ఎకరాలు కేటాయింపు

ఉప్పల్, మార్చి 17 ప్రభాతవార్త : ఉప్పల్ భగాయత్‌లోనే ఎంఎంసి కార్యాలయం నిర్మాణం చేపడుతున్నట్లు పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవా రం ఉప్పల్ భగాయత్‌లో నిర్మించతలపెట్టిన మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ కార్యాలయం స్థలాన్ని ఎల్బీనగర్, మేడ్చల్, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు మధుయాష్కీ గౌడ్, తోటకూర వజ్రేష్ యాదవ్, మందు ముల పరమేశ్వర్‌రెడ్డిలు పేర్కొన్నారు.ఉప్పల్ భగాయత్‌లో 10 ఎకరాలలో రూ.98 కోట్లతో ఆధునిక హంగులతో ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయనున్నారని వారు పేర్కొన్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా ఉప్పల్ లో ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేసేందుకు సిఎం రేవం త్‌రెడ్డి అంగీకరించారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ భగాయత్‌ను సంబంధిత విభాగాల అధికారులు ఎంపిక చేశారని తెలిపారు. ఎంఎంసీ పరిధి లోని ఉప్పల్, మల్కాజిగిరి, ఎల్బీనగర్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప్పల్ ప్రాంతం అనువుగా ఉంటుంద

ఉప్పల్ భగాయత్‌లో ఎంఎంసి కార్యాలయం నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

న్నారు. అందరికి అందుబాటులో ఉంటుందన్నారు.మూసీ ఒడ్డున భారీ ఎత్తున ఉప్పల్ భగాయత్‌లో ఎంఎంసీ కార్యా లయాన్ని నిర్మాణం చేపడుతారని తెలిపారు. స్థలాన్ని పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, మాజీ బోడుప్పల్ మే యర్ అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్‌లు బొంతు శ్రీదే వి, ధనపాల్‌రెడ్డి, పావనిరెడ్డి, పలువురు డివిజన్ అధ్యక్షు లు,పార్టీ అనుబంధ కమిటిల నేతలు,స్థానికులు పాల్గొన్నారు.

నాదర్‌గుల్ కాసువాగు రైతులకు అండగా ఉండి న్యాయం చేయిస్తా : కెఎల్ఆర్

సరూర్‌నగర్, మార్చి 17 ప్రభాతవార్త: నాదర్‌గుల్ కాసువాగు రైతులకు అండగా ఉండి వారికి న్యాయం చేయి స్తామని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీనిచ్చారు. బాలాపూర్ మండలంలోని నాదర్‌గుల్ గ్రామ సర్వే నెంబర్ 613లో తాము సాగు చేసిన భూముల్లో ఓ ప్రైవేటు సంస్థ అక్రమంగా ప్రహరీగోడను నిర్మిస్తున్నదనీ ఈ మేరకు తగిన చర్యలు తీసుకొని నిర్మాణాలను తొలగించాలని కోరుతూ కాసువాగు రైతులు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో కెఎల్ఆర్‌ను ఆశ్ర యించారు. ఈ సందర్భంగా వారు ఆయనకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం రైతులు ప్రైవేటు వ్యక్తుల వల్ల తాము పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టి కి తెచ్చారు. ఈ మేరకు స్పందించిన కెఎల్ఆర్ మాట్లాడు తూ ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ పాలనలో పేదలు, బడుగు, బలహీన వర్గాలకు సీలింగ్ భూ

నాదర్‌గుల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో కెఎల్ఆర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న కాసువాగు రైతులు

ములను ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాసువాగు రైతులు అధైర్యపడవద్దనీ తాము అండగా ఉండి న్యాయం జరిపిస్తామని హామీనిచ్చారు. అనంతరం ఆయన రెవెన్యూ అధికారులతో మాట్లాడి అక్రమ ప్రహరీగోడలను కూల్చివేయాలనీ అవసరమైతే పోలీసు బలగాల సాయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, నాయకులు పాల్గొన్నారు.

హబ్సిగూడలో విద్యుత్ అధికారుల బస్తీబాట

హబ్సిగూడలో ప్రజాబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఇ వెంకన్న, డిఇ సుబ్బారావు, ఎడిఇ దశరత్ తదితరులు

ఉప్పల్, మార్చి 17 ప్రభాతవార్త : హబ్సిగూడ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ శాఖ అధికారులు బస్తీబాట నిర్వహించారు. ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా హబ్సిగూడ పరిధిలోని హనుమాన్ టెంపుల్, జాలీ కేఫ్, నాచారం తదితర ప్రాంతాల్లోని ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు, ట్రీ కటింగ్, మెయింటెనెన్స్, స్పెస ర్స్ వేయడం తదితర పనులు పరిశీలించా రు. ఎఇ గణేష్ ఆధ్వర్యంలో పలువురు సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మరమ్మతులు చేపట్టారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్ఇ వెంకన్న, డిఇ సుబ్బారావు, ఎడిఇ దశరత్ మా ట్లాడుతూ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా పలు బస్తీలలో తిరిగి సమస్యలు తెలుసుకుంటు న్నామని తెలిపారు.వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు. సర్కిల్ పరి ధిలో కొత్త సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యు త్ పీడ ర్లు, బైఫరికేషన్ పనులు చేపట్టామని తెలిపారు. విద్యుత్ సమస్యలు ఏర్పడితే కం ట్రోల్ రూమ్‌కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీల్లో సత్తా చాటిన లార్డ్స్ విద్యార్థులు

సరూర్‌నగర్, మార్చి 17 ప్రభాతవార్త: షాటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఈనెల 14, 15 తేదీల్లో ప్రతిష్టా త్మకంగా జరిగిన

జాతీయ కరాటే పోటీల్లో పతకాలు సాధించిన లార్డ్స్ విద్యార్థులు

ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో బడంగ్‌పేట్ లా ర్డ్స్ హై స్కూల్‌కు చెందిన కరాటే శిక్షణ తీసుకున్న వి ద్యార్థులు సత్తా చాటి పతకాలను సాధించారు. హైదరాబాద్, గుజరాత్ లలో దేశంలోని వివిధ నగరాల్లో షాటోకాన్ కరాటే అసోసియేషన్ కరాటే పోటీలను ని ర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న లా ర్డ్స్ విద్యార్థుల్లో అక్షర గౌరి, యుతిక, వ్రింద, శ్రీనిమాన్, మణికంఠ, రిషి,చంద్రవర్ధన్, రణవీర్‌లు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా వి జేతలను లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్‌రెడ్డి లతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ రామిడి సంతోష్‌లు అభినందించారు.

అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనం బోల్తా

హయత్ నగర్, మార్చి 17 ప్రభాతవార్త :

గోవులను అక్రమంగా తరలిస్తున్న మినీ వాహనం బోల్తా పడిన సంఘట న హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు... మంగళవారం తెల్లవారుజామున గిలీ07గిరీ4116 వాహనంలో 8 ఎద్దులు, 4 ఆవులతో అతివేగంగా వెళ్తున్న అశోక్ లేయలాండ్ వాహనం పోలీస్ స్టేషన్ సమీపంలో బోల్తా పడింది. సంఘటనలో 2 ఎద్దులు, ఒక ఆవు గాయపడగా వాటితో పాటు మిగతా గోవులను పోలీసులు అబ్దుల్లాపూర్ మెట్ లోని గోశాలకు తరలించారు. అక్రమంగా గోవులను తరలించే క్రమంలో పోలీసులకు దొరక కూడదని వేగంగా వెళ్లడం వల్లే ప్రమాదం జరిగిందని గో సంరక్షకులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పురాతన పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహం ధ్వంసం

-నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

-బిజెపి నాయకులు,హింధూ సంఘాల నాయకులు డిమాండ్

తుర్కయంజాల్ మార్చి 17, ప్రభాతవార్త

పురాతన పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం – ఇది ఏ మతస్థులై నా సహించని చర్య. ఆలయాలు, విగ్రహాలు మన సంస్కృ తి, విశ్వాసం యొక్క ప్రతీకాలు. వాటిని దెబ్బతీయడం కేవ లం నేరం మాత్రమే కాదు, సమాజంలో శాంతి భంగం కూడా సంఘటన స్థలం సందర్శించి వనస్థలిపురం పోలీసు లకు ఫిర్యాదు చేయడం జరిగింది.సి.ఐ. రవి , ఏ.సి.పి. సహా పోలీసులు స్పాట్‌కు వచ్చి పంచముఖ ఆంజనేయ స్వా మి విగ్రహం ద్వసం చేసినా ఆ వ్యక్తులను ఎలాగైనా పట్టు కుంటాం" అని హామీ ఇవ్వడం జరిగింది. బీజేపీ నాయకులు, హిందూ సంఘాల నాయకులు దోషులను త్వరగా పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది. చెప్పాలంటే – ఇలాంటి ఘటనల్లో మతం, రాజకీయాలు ఏవీ కాకుండా, న్యాయం మాత్రమే జరగాలి. పోలీసులు సిసిటివి, సాక్షులు, స్థలం చుట్టుపక్కల ఫుటేజ్ ఆధారంగా వేగంగా దర్యాప్తు చేసి నిజమైన దోషులను బయటపెట్టి వారికి కఠిన చర్యలు తీసు కుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తుర్కయం జాల్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బచ్చి గళ్ళ రమేష్, కొంద్రు పురు షోత్తం, మల్లెల ప్రేమ్ సాయి, నోముల కార్తీక్, సురేష్, నందగిరి సురేష్ గౌడ్, సాగర్, అజయ్ గౌడ్, నక్క శివలిం గం గౌడ్, తొలి పురం నరసింహారెడ్డి,ఇందు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : కేఎల్ఆర్

కేఎల్ఆర్ తో చర్చిస్తున్న గణేష్‌నేత

ఎల్.బి.నగర్, మార్చి 17 ప్రభాతవార్త:

డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అవ సరమైన చర్యలు తీసుకుంటామని మాజీ ఎమ్మెల్యే మహేశ్వ రం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారె డ్డి పేర్కొన్నారు. శ్రీరామకృష్ణాపురం డివిజన్లో పలు కాలనీల అభివృద్ధి పనులకు సంబంధించి శ్రీరామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్‌రావ్ మంగళవారం లక్ష్మారెడ్డిని కలిశారు. సందర్భంగా డివిజన్లో పేరుకుపోయిన పలు సమస్యలను ఆయనకు వివరించారు. అందుకు స్పందించిన కేఎల్ఆర్ సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి వరం : ఎమ్మెల్యే



ఎన్ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మార్చి 17 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వరం అని ఎల్బీనగ ర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూరి కాలనీలో నివాసం ఉండే విజయ కుమారి గుండెనొప్పి సమస్యలతో బాధపడుతున్న నేపథ్యం లో ఆర్థికస్థితులు బాగలేక ఎమ్మెల్యేను సంప్రదించగా ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి రెండు లక్షల ఎన్ఓసిని మంజూరి చేయించిన పత్రాన్ని బాధితురాలి భర్త విశ్వనాథ్‌కు మంగళ వారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుందని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజారెడ్డి, ఆందొజు సత్యంచారి, పగిడిమర్రి శంకర్, నారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి : ఉప్పల రాజ్యలక్ష్మి

సమాఖ్య సమావేశంలో రాజ్యలక్ష్మి తదితరులు

ఎల్.బి.నగర్, మార్చి 17 ప్రభాతవార్త:

మహిళలు అన్ని రంగాలలో అభ్యున్నతి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలని ఇంటర్నేషనల్ వాసవీ మహిళా సమా ఖ్య సంఘా వ్యవస్థాపక అధ్యక్షురాలు ఉప్పల రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ వాసవీకాలనీలో ఐవీఎం స్ అధ్యక్షురాలు ఉప్పల రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవా రం మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా సమాఖ్య కార్యవర్గ సమావేశాన్ని సందడిగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, రాజకీ యంగా, సామాజికంగా ఎదిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లుని ఆ దిశగా మహిళలు ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా కంటి, దంత శిబిరం ఏర్పాటు చేసి మహిళలకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా పలువురు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వివిధ రంగాలలో అభ్యున్నతి సాధించిన పలువురు మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సంతోషి, జ్యోతి, సృజన, సంధ్య, వాసవీ తదితరులు పాల్గొన్నారు.

నేడు టెక్ఎతాన్ 2.0 ఆర్సి రోబో రెస్ చాంపియన్ షిప్ పోటీలు

మలక్ పేట, మార్చి 17, ప్రభాతవార్త: వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో మెకానికల్ ఇంజనీరింగ్ విభా గాం, రోబోటిక్ క్లబ్ , ఎఎస్ఎంఇ విద్యార్థులు టెక్ఎతాన్ 2.0 ఆర్సి రోబో రెస్ చాంపియన్ షిప్ పోటీలను ఈ నెల 18వ తేదీ బుధవారం కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఫాకల్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ పివిఎస్ సుభాషిణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానాన్ని వెలికి తీయడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ పోటీలలో మొదటి స్థానం సాధించిన వారికి రూ. 15వేలు, రెండవ స్థానం సాధించిన వారికి రూ. 7వేలు, ముడవ స్థానం సాధించిన వారికి రూ 5వేల నగదు బహుమతులను అందజేయనున్నట్లు వివరించారు. కావున విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఉప్పల్ నల్ల చెరువు పనులు పరిశీలించిన జోనల్ కమిషనర్

ఉప్పల్ నల్ల చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, ఇతర అధికారులు

ఉప్పల్, మార్చి 17 ప్రభాతవార్త : ఉప్పల్ నల్ల చెరువు సుందరీకరణ పనులను మంగళవారం ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా పలువురు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నల్ల చెరువు ప్రాంతాన్ని సర్వాంగా సుందరంగా ముస్తాబు చేస్తున్నారని, త్వరలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని సూచించారు. అనంతరం చెరువు వద్ద జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చెరువు సమీపంలో ఉన్న ఖాళీ స్థ లాన్ని పరిశీలించారు. ఆర్టీసీ బస్సులకు పార్కింగ్ కోసం ఖాళీ స్థలాన్ని ఉపయోగించుకునే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. టౌన్‌ప్లానింగ్ అధికారి నాగిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్‌లు: సబితా ఇంద్రారెడ్డి

ఇఫ్తార్‌లో సబితా ఇంద్రారెడ్డికి ఆప్యాయంగా పండ్లు తినిపిస్తున్న పహాడీషరీఫ్ ముస్లిం మహిళలు

సరూర్‌నగర్, మార్చి 17 ప్రభాతవార్త: మత సామరస్యానికి ప్రతీకగా మహేశ్వరం నియోజకవర్గం నిలుస్తున్నదని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అన్నా రు. నియోజకవర్గంలోని పహాడీషరీఫ్ డివిజన్‌లో మైనారిటీ నాయకుడు మహమూద్ యాస్మిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆమె ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లింలు ఆమెకు ఘనం గా స్వాగతం పలికారు. అనంతరం మహిళలు సబితా ఇంద్రారెడ్డికి సన్మానం నిర్వహించారు. ముస్లింల ప్రార్థనల అనంతరం ఉపవాస దీక్షలు విరమించిన వారికి ఆమె ఖర్జూ రాలు, పండ్లు ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు సామరస్యానికి దోహదపడుతున్నాయని అన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో ముస్లిం సంక్షేమానికి చాలా ప్రాధాన్యతనిచ్చారని ఆమె తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలకు తోఫాలు పంపిణీ చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పహాడీషరీఫ్‌తో పాటు పలు ప్రాంతాల నాయకులు, స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు చేయూత : ఎమ్మెల్యే

ఉప్పల్, మార్చి 17 ప్రభాతవార్త : అనారోగ్యంతో బాధ పడుతున్న పేదలకు తగు చేయూత అం దిస్తున్నామని ఉప్ప ల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నా రు. మంగళవారం ఉప్పల్ భరత్‌నగర్‌కు చెందిన పల్లా అరుణ కు అత్యవసరమైన

లబ్ధిదారులకు ఎల్ఓసి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

వైద్య చికిత్స కోసం సిఎం సహాయనిధి ద్వారా రూ.2లక్షల ఎల్ఓసి అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియో జకవర్గానికి చెందిన ఇద్దరికి సిఎం సహాయనిధి చెక్‌లు అంద జేసినట్లు తెలిపారు. ముందస్తుగా డబ్బులు చెల్లించకుండా ఆసుపత్రులలో చికిత్స పొందేందుకు వీలు అవుతుందన్నారు. ప్రజలకు సిఎం సహాయనిధి అండగా ఉంటుందని, పేద ప్రజల ఆరోగ్య రక్షణే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఆరోగ్య సమస్యల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడకుండా, ప్రభుత్వ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రాక్టికల్ నైపుణ్యాలను సాధించాలి

మీర్‌పేట్ టిఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఐబిఎం సర్టిఫికేషన్ శిక్షణా కార్యక్రమాలకు హాజరైన విద్యార్థులు

సరూర్‌నగర్, మార్చి 17 ప్రభాతవార్త: ఇంజనీరింగ్ విద్యార్థు లు ప్రాక్టికల్ నైపుణ్యాలను కూడా సాధించాలని మీర్‌పేట్ టిఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి తీగల మోనా నితీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మీర్‌పేట్ క్రాస్ రోడ్స్ సమీపం లోని తీగల రాంరెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో గత పది రోజు లుగా విద్యార్థులకు నిర్వహిస్తున్న ఐబిఎం సర్టిఫికేషన్ శిక్షణా కార్యక్రమాలు మంగళవారంతో ముగిసాయి. ఈ సందర్భం గా చివరి రోజు కార్యక్రమాన్ని పర్యవేక్షించిన సెక్రటరీ మోనా రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే పలు శిక్షణా కార్యక్రమాలను తమ కాలేజీలో నిర్వహించడం జరుగుతున్నదని వెల్లడించారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకున్న విద్యార్థులను ఆమె అభినందించారు. చదువుతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాల వైపు కూడా దృష్టి సారిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమె వ్యాఖ్యానించారు. భవిష్యత్తు లో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని ఆమె స్పష్టం చేశారు.అనంతరం శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థుల కు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా క్టర్ మధుసూదన్‌రావు, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూ విద్యా నగర్‌లో సిసి రోడ్డు పనులు పరిశీలన

నేరెడ్ మెట్, మార్చి 17,ప్రభాతవార్త : సిసి రోడ్డు నిర్మా ణ పనులను నాణ్యత ప్రమా ణాలతో నిర్మిం చాలని మాజీ కార్పొరేటర్ నిరు గొండ జగదీష్ గౌడ్ కాంట్రాక్టు

అధికారులకు సూచించారు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు న్యూ విద్యా నగర్ కాలనీలో కొనసాగుతున్న సీసీ రోడ్ పనులను స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు తుపా కుల జనార్దన్ తో కలసి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ సమీక్షించారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు చెప్పడతనని తెలి పారు.ఈ సందర్భంగా స్థానికులు పనుల నాణ్యత, నీటి నిల్వలు, రోడ్డు ఎత్తు వంటి అంశాలపై తమ అభిప్రాయాల ను వెల్లడించగా, వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, కాలనీవాసులు నందిని, సుబ్బారావు, రజని, కృష్ణ కుమారి, అశోక్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.